
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ తెలుగు రాష్ట్రాలలో వెలువడుతున్న తొలి తెలంగాణ దినపత్రిక
APTEL/2011/39851
# సామాజిక తెలంగాణ
జాతీయ దినపత్రిక epaper.samajikatelangana.in
Published from Hyderabad | సంపుటి: 14 | సంచిక: 217 | గురువారం 26-03-2026 | ఎడిటర్: పి.వెంకటరమణ | పేజీలు: 12 | వెల రూ. 5/-



## దేశంలో పెట్రోల్, డీజిల్
# కొరత లేదు


### ఇంధన ధరల్లో కూడా మార్పులు లేవు

- దేశవ్యాప్తంగా పైపులైన్ల విస్తరణ, నేచురల్ గ్యాస్ సరఫరా
- బ్లాక్ మార్కెటింగ్‌పై దాడులు కొనసాగిస్తున్నాం
- పైప్డ్ గ్యాస్ అందుబాటులో ఉన్న ప్రాంతాల్లో దానికే ప్రాధాన్యం
- ఆందోళనల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ మరోమారు ప్రకటన






**న్యూఢిల్లీ,**
పైపులతో నేచురల్ గ్యాస్ కు తాము ప్రాధాన్యం ఇస్తున్నామని, పెట్రోల్, డీజిల్‌కు దేశంలో ఎలాంటి కొరత లేదని, ఇంధనం ధరల్లో కూడా మార్పు లేదని పెట్రోలియం మంత్రిత్వ శాఖ బుధవారంనాడు ప్రకటించింది. వదంతులు నమ్మవద్దని కోరింది. గృహావసరాల కోసం వందశాతం పీఎన్‌జీ సరఫరాకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని పెట్రోలియం శాఖ సంయుక్త కార్యదర్శి సుజాతా శర్మ తెలిపారు. ఈ మేరకు నోటిఫికేషన్ ఇచ్చామని, -మిగతా 2 లో



## మీరేమైనా రాజులా... ఎందుకీ నిర్లక్ష్యం

- గురుగ్రామ్ పోలీసుల తీరుపై మండిపడ్డ సుప్రీం
- చిన్నారిపై అత్యాచరం జరిగితే ఇంత నిర్లక్ష్యమా
- క్రాస్ ఎగ్జామిన్ పేరుతో వేధింపులు చేస్తారా
- కనీసం కేసు కూడా పెట్టకుండా ఏం చేస్తున్నారు
- చిన్నారిని పిలిచి పదేపదే ప్రశ్నించడం ఎంత దారుణం
- ఎందుకు వారి ఇంటికి వెళ్లలేక పోయారు
- వెంటనే పోలీసులపై చర్యలకు సుప్రీం ఆదేశం

**న్యూఢిల్లీ,**
నాలుగేళ్ల బాలికపై జరిగిన అత్యాచారం కేసులో గురుగ్రామ్ పోలీసులు స్పందించిన తీరును సర్వోన్నత న్యాయస్థానం తీవ్రంగా తప్పుపట్టింది. ఆ చిన్నారితో పాటు వారి తల్లిదండ్రులతో అధికారులు ప్రవర్తించిన తీరు ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని మండిపడింది. బాలికను క్రాస్-ఎగ్జామినేషన్ చేసిన అధికారులను మందలిస్తూ.. ఈ చర్యలు ఆ బాలికను మరింత మానసిక వేదనకు గురిచేయడం సహా అగౌరవపరిచాయని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జయ్‌మాల్యా బాగ్చీలతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. తమ కూతురిపై అత్యాచారం జరిగిందని గురుగ్రామ్ పోలీసులకు ఫిర్యాదు చేసినా.. వారు చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తూ తల్లిదండ్రులు సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ వ్యాజ్యంపై విచారణ చేపట్టిన ధర్మాసనం.. నిందితుడి సమక్షంలో మేజిస్ట్రేట్.. ఆ బాలికను ఎలా ప్రశ్నించారనే దానిపై పోలీసులు, జిల్లా న్యాయవ్యవస్థ వివరణ ఇవ్వాలని కోరింది. 'పోలీసులు బాధితురాలి ఇంటికి ఎందుకు వెళ్లలేరు? వాళ్లేమైనా రాజులా?' అని ఈ సందర్భంగా సీజేఐ ప్రశ్నించారు. -మిగతా 2 లో




## తెలుగు రాష్ట్రాల్లో పెట్రోల్ కొరత


- నగరంలో పలుచోట్ల పెట్రో బంకుల మూత
- బంకుల ముందు క్యూ కడుతున్న వాహనదారులు


**హైదరాబాద్**
అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య యుద్ధంతో భారతదేశ వ్యాప్తంగా గ్యాస్, పెట్రోల్‌కు కొరత ఏర్పడింది. కొన్ని రోజులుగా ప్రజలు వంట గ్యాస్ సమస్యతో ఇబ్బందులు పడుతున్నారు. తాజాగా పెట్రోల్ నిల్వలు కూడా దేశంలో తగ్గిపోయాయన్న ప్రచారంతో బంకుల ముందు వాహనదారులు క్యూ కడుతున్నారు. తెలుగు రాష్ట్రాల్లోనూ దాదాపు ఇదే పరిస్థితి కనిపిస్తోంది. క్యూ కట్టి మరీ బంకుల నుంచి పెద్దఎత్తున ఇంధనాన్ని కొనుగోలు చేస్తున్నారు. హైదరాబాద్‌లోనూ అవసరం లేకున్నా లీటర్ల కొద్దీ పెట్రోల్ కొనుగోలు చేస్తున్నారు వాహనదారులు. దీంతో పలు బంకులు తాత్కాలికంగా మూతపడ్డాయి. -మిగతా 2 లో

## ప్రాజెక్టు కుశ పరీక్ష సక్సెస్

ఫైటరు జెట్లు, డ్రోన్లు, బాలిస్టిక్ క్షిపణులు లాంటి విస్తృత శ్రేణి వైమానిక ముప్పులను ఎదుర్కోవడమే దీని లక్ష్యం

2 లో





## ఇరాన్ వార్ ఎఫెక్ట్..

- త్వరలో బీర్ల ధరలు పెరిగే ఛాన్స్..
- 10-12 శాతం పెంపు..?


**న్యూఢిల్లీ**
ఇరాన్-ఇజ్రాయెల్-అమెరికా యుద్ధంతో ఇప్పటికే ఇండియాలో చమురు సంక్షోభం మొదలైంది. త్వరలో ఎరువుల కొరత వేధించే అవకాశం ఉంది. మరోవైపు ఔషధాల ధరలు కూడా పెరగొచ్చు. ఈ నేపథ్యంలో ఇండియన్స్‌కు మరో షాక్ తగిలే అవకాశం ఉంది. ఇండియాలో త్వరలో బీర్ల ధరలు పెరిగే ఛాన్స్ ఉంది. ముఖ్యంగా విదేశీ బ్రాండ్లు తమ బీర్ల ధరల్ని పెంచే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఇరాన్ యుద్ధం కారణంగా రవాణా స్తంభించిపోవడమే దీనికి ప్రధాన కారణం. బీర్ల తయారీలో వాడే గ్లాస్ బాటిల్స్, అల్యూమినియం క్యాన్ల తయారీకి అవసరమైన ముడిసరుకు విదేశాల నుంచే వస్తుంది. ప్రస్తుతం యుద్ధం కారణంగా రవాణా నిలిచిపోయి, వీటి దిగుమతులు ఆగిపోయాయి. దీంతో బీర్ల తయారీ కంపెనీలపై అదనపు భారం పడుతోంది. మరోవైపు చమురు ధరలు పెరగడం కూడా బీర్ల తయారీపై ప్రభావం చూపుతోంది. -మిగతా 2 లో

## కాంగ్రెస్ పార్టీకి జీవన్ రెడ్డి
# రాజీనామా

### నాలుగు పేజీల రాజీనామా లేఖ విడుదల

- పదేళ్లుగా అవమానాలు భరించాక కూడా...పట్టించుకోరా
- కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిందన్న భావనే లేదు
- రాహుల్ గాంధీ విధానాలకు విరుద్ధంగా తెలంగాణ కాంగ్రెస్ నడుస్తోంది
- 20 నెలలుగా పార్టీలో మానసిక వేదనకు గురైనట్లు ఆవేదన వ్యక్తం
- ఇక రేవంత్ రెడ్డిపైనే తన పోరాటం అన్న జీవన్ రెడ్డి

**జగిత్యాల**
కాంగ్రెస్ పార్టీకి మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి రాజీనామా చేవారు. రాజీనామా చేయడానికి గల కారణాలను వివరించారు. కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ విధానాలకు విరుద్ధంగా తెలంగాణ కాంగ్రెస్ నడుస్తోందని జీవన్ రెడ్డి ఆరోపించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్న సంతోషం లేకుండా చేశారని మండిపడ్డారు. 20 నెలలుగా పార్టీలో మానసిక వేదనకు గురైనట్లు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ క్రమంలో మాజీ మంత్రి -మిగతా 2 లో








## కదంతొక్కిన కలం కార్మికులు

- ఐఅండ్ పీఆర్ కమీషనరేట్ ముట్టడి
- వివక్ష విడనాడకపోతే రాష్ట్రవ్యాపిత ఆందోళన
- టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య

**హైదరాబాద్ /సామాజిక తెలంగాణ న్యూస్ /మార్చి 25:** జర్నలిస్టుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అవలంబభిస్తున్న నిర్లక్ష్యవైఖరి, వివక్ష ధోరణికి నిరసనగా అనేక మంది జర్నలిస్టులు బుధవారం హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లోని రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖ(ఐఅఃడ్ పీఆర్) కమీషనర్ కార్యాలయం(సమాచార భవన్) ముట్టడించారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఇచ్చిన రాష్ట్రవ్యాప్త జర్నలిస్టుల"ఛలో హైదరాబాద్"కార్యక్రమం పిలుపు మేరకు వివిధ జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో తరలి వచ్చిన జర్నలిస్టులు ప్రధాన రహదారిపై ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఐఅండ్ పీఆర్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ నిరసన ప్రదర్శన జరిపారు. అనంతరం జర్నలిస్టులు ప్రధాన ప్రవేశ ద్వారం ముందు బైఠాయించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వివక్షకు వ్యతిరేకంగా జర్నలిస్టులు చేసిన నినాదాలతో సమాచార భవన్ దద్దరిల్లింది. ఈ సందర్భంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు,రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం -మిగతా 2 లో



## ఇరాన్‌పై యుద్ధం గెలిచాం

- ఇరాన్‌ను సైనికంగా అంతమొందించాం
- ఇప్పటికే వారి నౌకాదళం, వైమానిక దళం పూర్తిగా ధ్వంసమవడం సహా రాడార్ వ్యవస్థలు కూడా దెబ్బతిన్నాయి
- ఆ దేశం ఇకపై ఎప్పటికీ అణ్వాయుధాలను అభివృద్ధి చేయకూడదు
- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటన

**వాషింగ్టన్,**
ఇరాన్ తో జరుగుతున్న యుద్ధంలో తాము గెలిచామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రటించుకున్నారు. ఈ పోరులో ఇరాన్‌ను సైనికపరంగా అంతమొందించామని ఆయన అన్నారు. ఆ దేశం ఇకపై ఎప్పటికీ అణ్వాయుధాలను అభివృద్ధి చేయకూడదనేదే తమ మొదటి షరతు అని.. దానికి ఇరాన్ అంగీకరించిందని కూడా ట్రంప్ పేర్కొన్నారు. 'ఇరాన్‌తో ప్రస్తుతం చర్చలు కొనసాగుతున్నాయి. అమెరికాతో ఒప్పందం కుదుర్చుకునేందుకు ఆ దేశం ఆసక్తిగా ఎదురుచూస్తోంది. ఇప్పటికే వారి నౌకాదళం, వైమానిక దళం పూర్తిగా ధ్వంసమవడం సహా రాడార్ వ్యవస్థలు కూడా దెబ్బతిన్నాయి. అమెరికా విమానాలు టెహ్రాన్ మీదుగా చక్కర్లు కొడుతున్నాయి. ఒకవేళ చర్చలు విఫలమైతే.. -మిగతా 2 లో

## కవిత పార్టీకి ముహూర్తం ఖరారు

### 27న శ్రీరామనవమి రోజు పార్టీ పేరు ప్రకటన

**హైదరాబాద్,**
తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత కొత్త పార్టీ ఏర్పాటుపై కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈనెల 27న శ్రీరామనవమి రోజు పార్టీకి సంబంధించిన అధికారిక ప్రకటన చేసే అవకాశముందని సమాచారం. శ్రీరామనవమి రోజు ఉదయం 8 గంటలకు కొత్త పార్టీ ఏర్పాటు-మిగతా 2 లో



## పాక్‌లాగా భారత్ దళారీ దేశం కాదు

- అంతర్జాతీయ భౌగోళిక రాజకీయాల్లో భారత్ దళారీ దేశంగా వ్యవహరించదు
- భారత్‌కు ప్రత్యేక గౌరవం ఉంది
- అఖిలపక్షంలో విదేశాంగ మంత్రి జైశంకర్

**న్యూఢిల్లీ**
పాకిస్థాన్‌ను 'దళారీ' దేశంగా కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ అభివర్ణించారు. పాకిస్థాన్‌లాగా భారతదేశం ఎప్పుడూ మధ్యవర్తిత్వం నెరపే దేశం, దళారీ దేశం కాదని అన్నారు. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలపై కేంద్రం నిర్వహించిన అఖిల పక్ష సమావేశంలో జైశంకర్ ఈ వ్యాఖ్యలు చేసినట్టు సంబంధిత వర్గాలు తెలిపాయి. పశ్చిమాసియాలో యుద్ధానికి ముగింపు పలికేలా వాషింగ్టన్-టెహ్రాన్‌తో మధ్యవర్తిత్వం వహించేందుకు పాక్ ముందుకు రావడంపై అఖిలపక్ష -మిగతా 2 లో



# ఇరాన్ వార్ ఎఫెక్ట్..

మొదటి తరువాయి

ప్రపంచంలో నాలుగోవంతు నేచురల్ గ్యాస్‌ను ఇండియా విదేశాల నుంచే దిగుమతి చేసుకుంటుంది. అది కూడా ఎక్కువగా పశ్చిమాసియా నుంచే వస్తుంది. అందులోనూ ఖతార్ నుంచే 40 శాతం చమురు దిగుమతి అవుతుంటుంది. కానీ, ఇప్పుడు గ్యాస్ సరఫరా లేక చమురు ధరలు పెరగడం, బాటిల్స్ సరఫరా నిలిచిపోవడంతో బీర్ల తయారీ కంపెనీలపై అదనపు భారం పడుతోంది. ఈ కారణంగా గ్లాస్ బాటిల్ ధరలు 20 శాతం పెరిగాయి. అలాగే, బీర్లను ఉంచే పేపర్ కార్టన్ రేట్లు కూడా రెట్టింపైనట్లు తయారీ కంపెనీలు చెబుతున్నాయి.లేబుల్స్, టేప్స్ వంటి ధరలు కూడా పెరిగాయి. పరిశ్రమలకు గ్యాస్ సరఫరా లేకపోవడంతో వీటన్నింటి తయారీ సంస్థలు తమ తయారీని తగ్గించాయి. ఫలితంగానే రేట్లు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో బీర్ల ధరలు పెంచాలని ప్రయత్నిస్తున్నట్లు తయారీదారులు పేర్కొంటున్నారు. వేసవి కాలం కావడం, డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో తమపై భారం తగ్గాలంటే 12 శాతం నుంచి 15 శాతం వరకు ధరలు పెంచాలని ప్రభుత్వాల్ని కోరుతున్నట్లు పరిశ్రమ వర్గాలు తెలిపాయి. ప్రభుత్వాలు అంగీకరిస్తే త్వరలోనే బీర్ల ధరలు పెరిగే అవకాశం ఉంది.

# ఇరాన్‌పై యుద్ధం గెలిచాం

మొదటి తరువాయి

అమెరికా ఏదైనా చేయగలదు' అని ట్రంప్ చెప్పారు. మరోవైపు ఇరాన్.. అమెరికాకు హోర్ముజ్ జలసంధికి సంబంధించి ఓ పెద్ద గిఫ్ట్ ఇచ్చిందని ట్రంప్ తెలిపారు. అయితే.. ఆ బహుమతి ఏంటనే వివరాలను మాత్రం ఆయన వెల్లడించలేదు. అది చాలా విలువైన గిఫ్ట్ అని చెప్పుకొచ్చారు. అయితే.. ట్రంప్ వ్యాఖ్యాలను పూర్తిగా తోసిపుచ్చింది ఇరాన్. అమెరికాతో ఇప్పటివరకు ఎలాంటి ప్రత్యక్ష చర్చలు జరగలేదని ఇరాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇదిలా ఉండగా.. పాకిస్థాన్, ఈజిప్ట్, టర్కీ వంటి దేశాలతో కలిసి ఇరాన్.. అమెరికాతో మధ్య మధ్యవర్తిత్వం వహించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు పాక్ సైన్యాధిపతి అసిమ్ మునీర్ ఇటీవల అగ్రరాజ్య అధ్యక్షుడు ట్రంప్‌తో మాట్లాడినట్టు పాక్ మీడియా సంస్థలు వెల్లడించినట్టు సమాచారం. మరోవైపు.. సౌదీ అరేబియా యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్.. ఇరాన్‌పై దాడులను కొనసాగించాలని ట్రంప్‌ను కోరినట్టు న్యూయార్క్ టైమ్స్ తన కథనంలో రాసుకొచ్చింది. యుద్ధానికి ట్రంప్ 5 రోజుల విరామం ప్రకటించినప్పటికీ.. గల్ఫ్ దేశాలపై ఇరాన్ దాడులు కొనసాగుతున్నాయి. సౌదీ అరేబియా బాలిస్టిక్ క్షిపణి ఇరాన్‌కు చెందిన 6 డ్రోన్‌లను కూల్చివేసింది. తూర్పు ప్రావిన్సులో తమ వాయు రక్షణ వ్యవస్థ ఒక బాలిస్టిక్ క్షిపణిని అడ్డుకుని ధ్వంసం చేసిందని సౌదీ రక్షణ శాఖ తెలిపింది. ఆ వివరాల ప్రకారం.. అదే ప్రాంతంలో కనీసం 6 డ్రోన్‌లను కూల్చివేసినట్టు సమాచారం. ఇజ్రాయెల్, కువైట్ దేశాలపైనా ఇరాన్ డ్రోన్ల దాడి కొనసాగిస్తున్నట్టు అంతర్జాతీయ మీడియా కథనాల ద్వారా తెలుస్తోంది.

# పాక్ లాగా భారత్ దళారీ దేశం కాదు

మొదటి తరువాయి

సమావేశంలో ప్రస్తావనకు వచ్చినట్టు చెబుతున్నారు. దీనిపై జైశంకర్ స్పందిస్తూ, పాకిస్థాన్ దళారీ దేశమని అన్నారు. అంతర్జాతీయ భౌగోళిక రాజకీయాల్లో భారత్ దళారీ దేశంగా వ్యవహరించదని చెప్పారు. ఇరాన్, అమెరికా-ఇజ్రాయెల్ మధ్య యుద్ధం నాలుగో వారానికి చేరుకోవడంతో మధ్యవర్తిత్వం వహించడానికి పాక్ ఉత్సాహం కనబరుస్తోంది. చర్చలకు ఆతిథ్యం ఇచ్చేందుకు తాము సిద్ధమని పాక్ ప్రకటించింది. ఈ నేపథ్యంలో భారత్ ఎందుకు మౌనంగా ఉందని విపక్షాలు ప్రశ్నించినప్పుడు, భారత్‌కు ప్రత్యేక గౌరవం ఉందని, ఎన్నడూ దళారీ దేశంగా వ్యవహరించదని జైశంకర్ వ్యాఖ్యానించారు.

# కవిత పార్టీకి ముహూర్తం ఖరారు

మొదటి తరువాయి

తేదీని ప్రకటించే అవకాశం ఉందని తెలంగాణ జాగృతి వర్గాలు చెబుతున్నాయి. ఈ సందర్భంగా పార్టీకి సంబంధించిన ముఖ్య అంశాలు వెల్లడించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. తన మెట్టినిల్లు నుంచి పార్టీ సింబల్, విధివిధానాలు ప్రకటించే అవకాశం ఉందని జాగృతి వర్గాలు పేర్కొంటున్నాయి. అంతేకాకుండా, కవిత తాను పోటీ చేసే నియోజకవర్గాన్ని కూడా ఇదే సందర్భంలో వెల్లడించవచ్చని చర్చ జరుగుతోంది.


# మీరేమైనా రాజులా... ఎందుకీ నిర్లక్ష్యం

మొదటి తరువాయి

ఈ కేసులో హరియాణా తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటి వాదనలు వినిపించారు. చిన్నారులపై లైంగిక నేరాల నుంచి రక్షణ(పోక్సో) చట్టంలోని సెక్షన్ 6(నేరం రుజువైతే 20ఏళ్ల జైలుశిక్ష) నుంచి నేరాన్ని సెక్షన్ 10(పదేళ్ల జైలుశిక్ష)కి ఎందుకు కుదించారని ధర్మాసనం నిలదీసింది. బాలల సంక్షేమ కమిటీ నివేదిక ఆధారంగా అభియోగాలను మార్చినట్టు భాటి సమాధానమివ్వగా.. బాలిక వాంగ్మూలం కంటే ఆ నివేదికకు ఎందుకు ప్రాధాన్యమిచ్చారని ప్రశ్నిస్తూ.. అసమర్థమైన విషయాన్ని సమర్థించవద్దని ఆగ్రహం వ్యక్తం చేసింది. డీసీపీ, ఏసీపీ హోదా కలిగిన పోలీస్ అధికారులు ఈ విచారణలో భాగమయ్యారు. ఆ చిన్నారిపై జరిగిన నేరం గురించి వారి అవగాహన ఇదే అయితే, మరి చట్టబద్ధమైన పాలన సంగతేంటి? అత్యాచారం అంటే లైంగిక చొరబాటు మాత్రమే కాదు. ఈ విషయంలో పోలీసులకు స్పష్టమైన అవగాహన లేకపోవడం తీవ్ర ఆవేదన కలిగిస్తోంది. నేర తీవ్రతను తగ్గించేందుకే అత్యున్నత పోలీస్ అధికారులను రంగంలోకి దించారు' అని జస్టిస్ బాగ్చి అన్నారు. పోలీసులు కనీసం చట్టాన్ని చదవలేదు. నాలుగేళ్ల చిన్నారి నిర్దోషిత్వాన్ని నమ్మలేదు. వారికి సిగ్గుండాలి. రాష్ట్రానికి చట్టంపై ఏమాత్రం గౌరవం ఉన్నా, వారిని తక్షణమే బదిలీ చేయాలి. సీసీటీవీ కెమెరాలు లేవని చెబుతున్నారు. 15 రోజులుగా ఏమీ చేయకుండా.. మేమీ కేసును పరిగణనలోకి తీసుకున్నాకే అరెస్ట్‌లు మొదలెట్టారు. మీరెందుకంత తీరిక లేకుండా ఉన్నారో మేమే చెప్పాలా? ఈ కేసు సున్నితత్వం లేమికి పరాకాష్ఠగా నిలుస్తోంది. సీడబ్ల్యూసీ సభ్యులు ఎవరు? వారిని ఎవరు నియమిస్తారు? వారి అర్హతలేమిటి?' అని సీజేఐ సూర్యకాంత్ ప్రశ్నలవర్షం కురిపించారు. ఈ కేసు నమోదులో భాగంగా అఫిడవిట్‌లో పలుమార్లు ఆ చిన్నారి పేరు ప్రస్తావించడంపైనా ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. గురుగ్రామ్ పోలీసులు నిర్లక్ష్యపూరితమైన, బాధ్యతారహితమైన, పూర్తిగా చట్టవిరుద్ధమైన దర్యాప్తు విధానాన్ని కొనసాగించారని.. ఈ తీరుతో ఆ చిన్నారి మరింత మానసిక క్షోభకు గురై ఉంటుందని అభిప్రాయపడింది.

# ప్రాజెక్టు కుశ పరీక్ష సక్సెస్

**ఫైటరు జెట్లు, డ్రోన్లు, బాలిస్టిక్ క్షిపణులు లాంటి విస్తృత శ్రేణి వైమానిక ముప్పులను ఎదుర్కోవడమే దీని లక్ష్యం**



**న్యూఢిల్లీ,**

రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీవో) అభివృద్ధి చేసిన దీర్ఘశ్రేణి గగనతల రక్షణ వ్యవస్థ 'ప్రాజెక్టు కుశ' తొలి అభివృద్ధి పరీక్షలను భారతదేశం విజయవంతంగా పూర్తి చేసింది. ఈ వ్యవస్థను మూడు అంచెల ఇంటర్‌సెప్టర్ క్షిపణి అమరికతో రూపొందించారు.ఇది 150 కి.మీ నుంచి 450 కి.మీ లక్ష్యాలను ఛేదించగల సామర్థ్యాన్ని కలిగి ఉంది. ఫైటరు జెట్లు, డ్రోన్లు, బాలిస్టిక్ క్షిపణులు లాంటి విస్తృత శ్రేణి వైమానిక ముప్పులను ఎదుర్కోవడమే లక్ష్యంగా దీనిని రూపొందించారు.

# కాంగ్రెస్ పార్టీకి జీవన్ రెడ్డి రాజీనామా

మొదటి తరువాయి

జీవన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. నాలుగు పేజీల రాజీనామా లేఖను కార్యకర్తల సమావేశంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. రేవంత్‌రెడ్డి మీద పోరాటం చేస్తానంటూ శపథం చేశారు. తనను నమ్ముకున్న అనుచరులకి పదవులు రాకపోతే పార్టీలో కొనసాగడం అవసరమా అని ప్రశ్నించారు. ప్రభుత్వ న్యాయవాదుల నియామకంలోనూ తాను న్యాయవాదిని అయినా పట్టించు కోలేదన్నారు. గత పదేళ్లలో కాంగ్రెస్ కార్యకర్తలని హింసించి కొట్టించినవారిని గద్దెనెక్కిస్తే ఎలా? అని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వం మాది అన్న ఫీలింగ్ మావారికి లేదని.. గాంధీభవన్‌లో ఫిరాయింపుల ఎమ్మెల్యే ఉంటే సమావేశంలో ఎలా పాల్గొంటారన్నారు. రాహుల్ గాంధీ ఫాంచ్ న్యాయ్ అని రాజ్యాంగం పట్టుకొని తిరుగుతే ఇక్కడ రాజ్యాంగాన్ని అవమాన పరుస్తున్నారన్నారు. ఈ వయస్సులో నేను పార్టీ మారి ఎం చేస్తాను. కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల్లో తలదూర్చితే నేను ఎలా భరిస్తాను. నేను ఇరవై మాసాలు ఓపిక పట్టాను. కాంగ్రెస్ పార్టీలో నన్ను అడుక్కునే స్థాయికి పట్టుకొచ్చారు. మీనాక్షి నటరాజన్ ఎనభై శాతం సీట్లు నాకే ఇస్తామని మాట ఇచ్చారు.. ఆ మాట పట్టించుకోలేదు. నాకు టికెట్లు ఇవ్వాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఎలా చెబుతాడు. పదవులు కావాలనుకుంటే నేను బీఆర్‌ఎస్‌లోకి వెళ్లేవాడిని. పీసీసీ అధ్యక్షుడు కావాల్సి నోడిని నా హక్కుల కొసం పోరాటం చేసే పరిస్థితి వచ్చింది. జీవన్ రెడ్డి అణగదొక్కాలన్నదే మీ ఆలోచన. చంద్రబాబు, కేసీఆర్‌ల మీద పోరాటం చేశాను.. ఇప్పుడు రేవంత్‌రెడ్డి మీద పోరాటం చేస్తాను. అడుగులకి మడగులు ఒత్తేటోళ్ళే మీకు కావాలా? రాహుల్ గాంధీ ఆలోచనలకు అనుగుణంగా నడిచే వాణ్ని అణగదొక్కారు. బతకవచ్చిన పోచారం శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వం సపహాదారుడా? పోచారం ఇప్పటివరకు ఏం సలహాలు ఇచ్చాడని సీనియర్ నేత జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. పార్టీ ఫిరాయింపుల అంశంలో రాహుల్ నిర్ణయానికి వ్యతిరేకంగా రాష్ట్ర నాయకత్వం ప్రవర్తిస్తోందని జీవన్ రెడ్డి మండిపడ్డారు. హైకమాండ్ తీరు, పార్టీలోకి జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ను తీసుకున్న కారణంగానే మనస్తాపంతో పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ కష్టార్జితమని.. పదేళ్లు తమను ఇబ్బంది పెట్టిన వారిని తీసుకువచ్చి పార్టీలో చేర్చుకుంటారా? అంటూ ధ్వజమెత్తారు. తెలంగాణ కాంగ్రెస్ నిర్ణయాలు జాతీయస్థాయిలో ప్రభావితం చూపబోతున్నాయని.. 'జై భీమ్-జై సంవిధాన్-జై బాపు' నినాదాలకు తూట్లు పొడిచారంటూ విమర్శించారు. కాంగ్రెస్‌ను వీడటం బాధగా ఉన్నా తప్పడం లేదంటూ మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వివరించారు.

# కదంతొక్కిన కలం కార్మికులు

మొదటి తరువాయి

రెండేళ్లుగా జర్నలిస్టుల పట్ల వివక్ష చూపుతుందని, జర్నలిస్టుల సమస్యలను విస్మరించిందని విమర్శించారు. అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో జర్నలిస్టుల సంక్షేమం ఊసే లేదని, కనీసం జర్నలిస్టుల సంక్షేమం గురించి ఒక్క మాట కూడా చెప్పకుండా, నిధులు కేటాయించకుండా దారుణమైన అన్యాయం చేసిందని అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా జర్నలిస్టులకు కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వలేదని,హెల్త్ కార్డులు సైతం ఇవ్వలేకపోయిందని ఆయన దుయ్యబట్టారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల ఊసే లేదని, సుప్రీం కోర్టు తీర్పును సాకుగా చూపి ఇళ్ల స్థలాలు ఇవ్వకుండా తప్పుకుంటుందని ఆరోపించారు. పదవీవిరమణ పొందిన పాత్రికేయులకు అనేక రాష్ట్రాలలో పెన్షన్ ఇస్తుండగా, మన రాష్ట్రంలో ఏ ఒక్కరికీ పెన్షన్ ఇవ్వడంలేదని అన్నారు. చిన్న, మధ్య తరహా పత్రికలు, పీరియాడికల్స్ ను పూర్తిగా అణిచివేస్తున్నదని, గత రెండేళ్లుగా అడ్వర్టైజ్మెంట్స్ బిల్స్ చెల్లించలేదని ధ్వజమెత్తారు. ఆర్ ఎన్ ఐ, పీఆర్ జిఐ రిజిస్ట్రేషన్ తో నడుస్తున్న అనేక చిన్న, మధ్య తరహా పత్రికలను ఎంపానల్మెంట్ చేయడం లేదని, కనీసం ఆ పత్రికలకు అక్రెడిటేషన్ కార్డులు కూడా ఇవ్వకపోవడం దారుణమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత ఎన్నికల్లో జర్నలిస్టులకిచ్చిన హామీల్లో ఏ ఒక్కటీ



అమలు చేయకుండా మోసం చేశారని మామిడి సోమయ్య ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వం ఇదే విధంగా జర్నలిస్టుల సంక్షేమానికి ఎటువంటి చర్యలు తీసుకోకుండా వివక్ష చూపుతూ, నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తే రాష్ట్రవ్యాప్తంగా త్వరలో జర్నలిస్టుల చైతన్య యాత్రతో ప్రజల్లోకి వెళతామని మామిడి సోమయ్య హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జై స్వరాజ్ పార్టీ అధినేత కాసాని శ్రీనివాసరావు గౌడ పాల్గొని సంపూర్ణ మద్దతు తెలిపారు. ఆయన మాట్లాడు జర్నలిస్టులను విస్మరించే ప్రభుత్వాలకు పుట్టగతులు ఉండవని అన్నారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.
ఫెడరేషన్ రాష్ట్ర కో- కన్వీనర్లు బండి విజయకుమార్, వల్లాల జగన్, తన్నీరు శ్రీనివాస్, కుడితాడు బాపూరావు, నేషనల్ కౌన్సిల్ సభ్యులు జగదీశ్వర్,కృష్ణమాచారి, ఎర్రమిల్లి రామారావు, రాష్ట్ర నాయకులు కే. పాండురంగారావు, పొట్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మహమ్మద్ రఫీ, పద్మనాభరావు, ఉమామహేశ్వరరావు, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి. రవి, కో- కన్వీనర్లు ఆర్.శ్రీనివాస్ గౌడ్, సంతోష్, బ్రహ్మం,మహిళా నాయకులు సాజిదా, మంజులారెడ్డి, శివపార్వతి, సుస్మిత, తీగవరపు శాంతి, వివిధ జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఐఅండ్ పిఆర్ డైరెక్టర్ కిషోర్ బాబు కు అందజేశారు.

# దేశంలో పెట్రోల్, డీజిల్ కొరత లేదు

మొదటి తరువాయి

నిర్దిష్ట కాలపరిమితి లోపు దేశవ్యాప్తంగా పైపులైన్ల విస్తరణ, నేచురల్ గ్యాస్ మౌలిక వసతుల అభివృద్ధి జరగనుందని చెప్పారు. పశ్చిమాసియాలో ఘర్షణల నేపథ్యంలో ఎల్పీజీ, ఇంధనం కొరతపై ఆందోళనలను ప్రస్తావిస్తూ, ప్రజలు ఎలాంటి వదంతులు నమ్మవద్దని, ప్యానిక్ బైయింగ్‌కు పాల్పడవద్దని కోరారు. రిఫైనరీలు గరిష్ట సామర్థ్యంతో పనిచేస్తున్నాయని, ఏటా 26 కోట్ల టన్నుల రిఫైనరీ సామర్థ్యం మనకు ఉందని చెప్పారు. గత రెండు రోజులుగా రిటైల్ ఔట్‌లెట్‌లు, పెట్రోల్ బంకుల వద్ద పెద్దఎత్తున జనం క్యూలు కడుతుండటం తమ దృష్టికి వచ్చిందని, అయితే ఆందోళన అవసరం లేదని, దేశంలో తగినన్ని పెట్రోల్, డీజిల్ నిల్వలు ఉన్నాయని చెప్పారు. పెట్రోల్, డిజిల్ ధరలు కూడా పెరగబోవడం లేదని వివరించారు. వలస కార్మికులకు ప్రాధాన్యతా క్రమంలో 5 కిలోల సిలెండర్లు అందిస్తామని సుజాతా శర్మ తెలిపారు. 26 రాష్ట్రాలకు 22,000 టన్నుల ఎల్పీజీ కేటాయించామన్నారు. మంగళవారంనాడు 30,000 ఐదు కేజీల సిలెండర్లు ఇచ్చామని చెప్పారు. బ్లాక్‌మార్కెటింగ్, అక్రమ నిల్వలకు కళ్ళెం వేసేందుకు 2,700 దాడులు జరిపామని, 2,000 సిలెండర్లు స్వాధీనం చేసుకున్నామని అన్నారు. గ్యాస్ రీఫిల్ బుకింగ్ గడువు పెంపుపై వస్తున్న వార్తలు నిజం కాదనీ, గ్యాస్ బుకింగ్ సమయాల్లో ఎలాంటి మార్పులూ లేవనీ సుజాత శర్మ వివరించారు. కనెక్షన్‌తో సంబంధం లేకుండా పట్టణ ప్రాంతాల్లో రీఫిల్ బుకింగ్‌కు 25 రోజులు, గ్రామీణ ప్రాంతాల్లో 45 రోజుల గడువు ఎప్పటిలాగానే కొనసాగుతుందని సుజాత శర్మ స్పష్టం చేశారు. ఇదిలావుంటే పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో దేశంలో ఎల్పీజీ కొరతను అధిగమించడం సహా గ్యాస్ పంపిణీ వ్యవస్థలో సమూల మార్పులు తీసుకువచ్చే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పైప్డ్ న్యాచురల్ గ్యాస్(పీఎన్‌జీ) సరఫరా అందుబాటులో ఉన్న ప్రాంతాల్లో వెంటనే దానికి మారాలని ఆయా వినియోగదారులకు సూచించింది. లేనిపక్షంలో లిక్విడ్ పెట్రోలియం గ్యాస్(ఎల్‌పీజీ) సరఫరాను నిలిపివేస్తామని కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల మంత్రిత్వ శాఖ ఉత్తర్వులిచ్చింది. దేశంలో పీఎన్‌జీని ప్రోత్సహించే దిశగా ముందడుగు వేస్తున్న కేంద్రం.. ఈ మేరకు 3 నెలల గడువు నిర్దేశిస్తూ ఆదేశాలు జారీచేసింది. పీఎన్‌జీ సౌకర్యం అందుబాటులో ఉన్న ప్రాంతాల్లోని ఎల్‌పీజీ సిలిండర్లను మౌలిక సదుపాయాలు లేని ఏరియాలకు మళ్లించడమే ఈ చర్య ప్రధాన ఉద్దేశమని కేంద్రం స్పష్టం చేసింది. పీఎన్‌జీకి మారడం వల్ల రీఫిల్ బుక్‌చేసే అవసరముండదు. దీంతోపాటు నిరంతర గ్యాస్ సరఫరా అందుబాటులో ఉంటుంది. అయితే.. పీఎన్‌జీ సరఫరాలో సాంకేతిక సమస్యలు, ఇంటికి పైప్‌లైన్ కనెక్షన్ ఇవ్వడం అసాధ్యమైన సందర్భంలో మాత్రమే ఎల్‌పీజీ సరఫరా కొనసాగుతుంది.కానీ.. దానికి పీఎన్‌జీ గ్యాస్ కంపెనీ నుంచి నిరభ్యంతర పత్రంతప్పనిసరి.
మేరకు పీఎన్‌జీ నిర్మాణాలను వేగవంతం చేసేందుకు పలు చర్యలు చేపట్టింది కేంద్రం. పైప్డ్ గ్యాస్ లైన్‌కు నిర్ణీత గడువులోగా అధికారులు అనుమతులు మంజూరు చేయాలి. నిర్దేశిరచిన ఫీజుకంటే ఎక్కువ వసూలు చేయకూడదు. హౌసింగ్ సొసైటీలు లేదా భూయజమానులు కూడా పైపులైన్ సరఫరాకు ఎలాంటి ఆటంకాలు కలిగించరాదు. అలాంటి సందర్భాలేమైనా తలెత్తితే ఆ ప్రాంతానికి ఎల్‌పీజీ సరఫరాను నిలిపివేయడం సహా సంబంధిత వ్యక్తులపై అధికారులు చర్యలు తీసుకునేందుకు వీలుంటుందని ఉ

# తెలుగు రాష్ట్రాల్లో పెట్రోల్ కొరత

మొదటి తరువాయి

నగర వ్యాప్తంగా చాలా బంకుల వద్ద నో స్టాక్ బోర్డులు కనిపించడంతో ప్రజలు మరింతగా ఆందోళన చెందుతున్నారు. పెట్రోల్ కొరతతో ఇబ్బందులు తప్పవన్న వదంతులే ఇందుకు కారణం. అయితే, దీనిపై తెలంగాణ పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ కీలక ప్రకటన చేసింది్గ÷లంగాణలో సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయని తెలిపింది. రాష్ట్ర ప్రజలెవరూ ఆందోళన చెందవద్దని సూచించింది. పీఆర్ఎస్‌వో(ఖఖాక్ష)లకి విరుద్ధంగా ప్రజలు, బంకుల యాజమాన్యాలు ప్రవర్తించవద్దని చెప్పింది. అవసరాన్ని బట్టి మాత్రమే పెట్రోల్, డీజిల్ కొనాలని అసోసియేషన్ విజ్ఞప్తి చేసింది. సప్లయ్ చైన్స్ సరిగ్గా పని చేస్తున్నాయని.. ఎవరూ ఆందోళన చెందాల్సిన పని లేదని తెలిపింది. మరోవైపు భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్(ఃఖఅఔ) అడ్వైజరీ జారీ చేసింది. పెట్రోల్, డీజిల్ కొరత వదంతులు పూర్తిగా నిరాధారమైనవని తెలిపింది. భారతదేశంలో పుష్కలంగా ఇంధన నిల్వలు ఉన్నాయని పేర్కొంది. దేశవ్యాప్తంగా సరఫరా నడుస్తోందని.. బీపీసీఎల్ పూర్తిస్థాయిలో పనిచేస్తోందని అడ్వైజరీలో తెలిపింది. పెట్రోల్, డీజిల్ కొరతతో రాష్ట్రవ్యాప్తంగా వాహనదారుల ఆందోళన నేపథ్యంలో తెలంగాణ పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ స్పందించింది. పెట్రోల్, డీజిల్ కొరత ఉందన్న వదంతులు పూర్తిగా అవాస్తవమని కొట్టిపారేసింది. సోషల్‌మీడియాలో వస్తున్న ప్రచారాలతో తప్పుడు ప్రచారాల కారణంగా ప్రజలు అనవసరంగా పెట్రోల్ బంకులను పరుగులు తీస్తూ, ట్యాంకులు నింపుకుంటున్నారని తెలిపింది. ఈ భయాందోళనల కారణంగా సాధారణ స్థాయి కంటే 2.5 నుంచి 3 రెట్లు అధికంగా అమ్మకాలు జరుగుతు న్నాయని తెలంగాణ పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ తెలిపింది. దీంతో కొన్ని ప్రాంతాల్లో తాత్కాలి కంగా ఇంధన నిల్వలు తగ్గినట్లు కనిపిస్తున్నాయని పేర్కొంది. రాష్ట్రంలో ఎలాంటి ఇంధన కొరత లేదని స్పష్టంచేసింది. ఊఖఅఔ, ఎక్షఅఔ, ఃఖఅఔ సంస్థల వద్ద తగినంత నిల్వలు ఉన్నాయని.. సరఫరా వ్యవస్థ సక్రమంగా కొనసాగుతుందని తెలిపింది. పెట్రోల్ లేదా డీజిల్‌ను క్యాన్లలో నిల్వ చేయడం ప్రమాదకరమని.. ఇది ఖఇ÷ూక్ష నిబంధనలకు విరుద్ధమని పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ హెచ్చరించింది. ఇంధనాన్ని తప్పుగా నిల్వ చేయడం వల్ల అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం తెలిపింది. భయాందోళనలతో అధికంగా ఇంధనాన్ని కొనుగోలు చేసి నిల్వ చేసుకోవద్దని సూచించింది.

సామాజిక తెలంగాణ

గురువారం 26-3-2026

# టెండర్ దారుల సమక్షంలో పూర్తి పారదర్శకంగా మోటర్ ట్రాన్స్పోర్ట్ విభాగానికి చెందిన పాత సామగ్రి వేలం పూర్తి





**- జిల్లా ఎస్.పి శరత్ చంద్ర పవార్, ఐపీఎస్**

నల్గొండ బ్యూరో మార్చ్ 25 /సామాజిక తెలంగాణ/ జిల్లా పోలీస్ కార్యాలయంలోని మోటర్ ట్రాన్స్పోర్ట్ విభాగానికి చెందిన ఉపయోగించకుండా కాలం చెల్లిన పాత టైర్లు, బ్యాటరీలు, ఆయిల్ డ్రమ్స్, ఇనుప విడి భాగాలు మరియు ఇతర సామగ్రిపై బహిరంగ వేలం ప్రక్రియను టెండర్ దారుల సమక్షంలో పూర్తి పారదర్శకంగా నిర్వహించినట్లు జిల్లా ఎస్.పి శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ తెలిపారు. జిల్లా ఎస్.పి గారు నియమించిన కమిటీ ఆధ్వర్యంలో ఈ రోజు ఉదయం జిల్లా పోలీస్ కార్యాలయ ప్రాంగణంలో వేలం ప్రక్రియను నిర్వహించడం జరిగింది. ఈ వేలం కార్యక్రమం పూర్తిగా నిబంధనలు, విధివిధానాలు పాటిస్తూ



పారదర్శకంగా నిర్వహించబడినట్లు ఆయన వెల్లడించారు. పోలీస్ శాఖకు సంబంధించిన పాత మరియు ఉపయోగించరాని సామగ్రిని సరైన విధంగా నిర్వాహణ చేయడం, ప్రభుత్వ ఆదాయాన్ని పెంపొందించడం మరియు శాఖలో శుభ్రత, సమర్థ నిర్వహణను కొనసాగించడం లక్ష్యంగా ఈ వేలం కార్యక్రమం చేపట్టినట్లు జిల్లా ఎస్.పి గారు



పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్.పి రమేష్, ఎస్.బి డి.ఎస్.పి మల్లారెడ్డి, మోటర్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ సూరప్ప నాయుడు, వెల్ఫేర్ ఆర్.ఐ సంతోష్, అడ్మిన్ సురేష్ మరియు ఇతర అధికారులు సమక్షంలో విజయవంతంగా పూర్తి చేయడం జరిగింది.

# మనిషిని మూర్ఖం గా మారుస్తుంది మూఢ నమ్మకం

**అందుకే మూఢనమ్మకాలపై ప్రజలు చైతన్యవంతులు కావాలి**

సామాజిక తెలంగాణ పత్రిక జమ్మికుంట ప్రతినిధి 25 మార్చ్

గంద్రపల్లి గ్రామంలో గత నెల రోజుల నుండి జరుగుతున్న సంఘటనలు (యాదృచ్ఛికంగా జరుగుతున్న మరణాలు) గ్రామంలో చేతబడి,బాణామతి జరుగుతుందని గ్రామానికి కీడు సోకిందని గ్రామ ప్రజలందరూ ఊరు విడిచి గ్రామ పొలిమేర లో ఉదయం నుండి రాత్రి వరకు ఉండడం గ్రామంలో జరుగుతున్న సంఘటనల మీద జిల్లా కలెక్టర్ గారు మరియు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి గారి ఆదేశానుసారం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వరుణ మరియు గ్రామ సర్పంచ్ శ్రీమతి తోట కవిత లక్ష్మణ్ గారి సారధ్యంలో గంద్రపల్లి గ్రామంలో చేతబడి,బాణామతి వంటి మూఢనమ్మకాలపై అవగాహన కల్పిస్తూ గ్రామంలో పర్యటించడం జరిగింది ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ వరుణ మరియు గ్రామ సర్పంచ్ శ్రీమతి తోట కవితా లక్ష్మణ్ మాట్లాడుతూ చేతబడి బాణామతి వంటి మూఢనమ్మకాలను ప్రజలు ఎవరు నమ్మవద్దని అటువంటి వాటికి దూరంగా ఉండాలని ప్రజలు ఎవరైనా అనారోగ్యం




బారిన పడితే మూఢనమ్మకాల జోలికి పోకుండా అందుబాటులో ఉన్న ప్రభుత్వ వైద్య సిబ్బందిని సంప్రదించాలని మూఢనమ్మకం మనిషిని మూర్ఖంగా చేస్తుందని మనిషిని మనిషిలాగ ఉండనివ్వదని అందుకే ప్రజలందరూ మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలని ప్రజలను చైతన్య పరచడం జరిగింది వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద వైద్య శిబిరం ఏర్పాటుచేసి ఆరోగ్య సమస్యలు ఉన్న ప్రజలకు వైద్య పరీక్షలు చేసి చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్న వారికి మందులు ఇవ్వడం జరిగింది. హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ వేసవికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు ముఖ్యంగా వడదెబ్బ బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వేసవి ఎండల తీవ్రతలకు ఉష్ణ గ్రతలు పెరగటం వల్ల



ప్రజలు వడ దెబ్బకు గురయ్యే అవకాశం వుంది కాబ్బటి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వడ దెబ్బ లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలను క్లుప్తంగా వివరించి చెప్పినారు. బయటికి వెళ్లినప్పుడు గొడుగు, టోపీ, తలపాగ, తెల్లని కాటన్ దుస్తులు ధరించాలని సూచించారు. ఉదయం మరియు సాయంత్రం ఎండ లేని సమయంలో పనులు చేసుకోవాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీమతి తోట కవిత లక్ష్మణ్, వైద్యాధికారి డాక్టర్ వరుణ, డాక్టర్ కార్తీక్, హెల్త్ ఎడ్యుకేటరు అడిదెల మోహన్ రెడ్డి,హెల్త్ సూపర్ వైజర్ అరుణ, ల్యాబ్ టెక్నీషియన్ రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి రాము, ఏఎన్ఎం మణెమ్మ, దీపిక ఆశా, కారోబార్ పురషోత్తం రావు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# చిన్నంబావి మండల నూతన ఏసై రామన్ గౌడ్ ని సన్మానించిన

**అమ్మాయి పల్లి గ్రామ సర్పంచ్ కవిత ప్రభంజన్ గౌడ్**

వనపర్తి జిల్లా ప్రతినిధి సామాజిక తెలంగాణ

చిన్నంబావి మండలంలోని కొత్తగా బాధ్యతలు స్వీకరించిన సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పి.రామన్ గౌడు ని సన్మానించి చిన్నంబావి మండలంలోని ప్రతి గ్రామానికి రక్షణగా ఉంటూ ఎక్కడ ఏ సమస్య రాకుండా చూసుకోవాలని ప్రజల పట్ల, రైతుల పట్ల, సామాజిక చైతన్యం పై, సామాజిక బాధ్యత పై, మంచి అవగాహన కార్యక్రమాలు చేస్తూ చిన్నంబావి మండలాన్ని, మండలంలోని వివిధ గ్రామాల ప్రజలకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తూ ప్రజలను ఎంతో ఉత్తమమైన వ్యవస్థ వైపు ప్రజలుగా తీర్చిదిద్దాలని, మండలాన్ని మండలంలోని వివిధ గ్రామాల ప్రజలను సస్యశ్యామలంగా చూసుకోవాలని మనస్ఫూర్తిగా శు



భాకాంక్షలు తెలియజేస్తూన్నాం అన్ని అమ్మాయి పల్లి గ్రామ సర్పంచ్ కవిత ప్రభంజన్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మాయిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రభంజన్ గౌడ్, వెంకటేష్ నాయుడు, గ్రామ అధ్యక్షులు మోహన్ రెడ్డి, సత్యారెడ్డి, రామన్ గౌడు, కవీందర్ గౌడ్, అల్లెన్న గౌడ్, సుకుమార్, దర్గయ్య, చారకొండ బాబు, తెలుగు రాముడు, గోవర్ధన గౌడ్, బిట్టు, జహంగీర్ అంజి అమ్మాయి పల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఏప్రభుత్వ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు గురుకుల ప్రభంజనంప




సామాజిక తెలంగాణ లక్షెట్టిపేట :-

లక్షెట్టిపేట పట్టణంలోని ఎం.పీ.పీ ఎస్ ముల్కలగూడెం పాఠశాల నుంచి గురుకుల పాఠశాలకు ఎంట్రన్స్ పరీక్షల్లో 8 మంది విద్యార్థులు పరీక్ష రాశారు 8 మంది విద్యార్థులకు కూడా మొదటి లిస్టులోనే అందరికీ సీట్లు వచ్చాయి సీట్లు సాధించిన విద్యార్థిని విద్యార్థులు 1 అద్విత్.2 నక్షత్ర. 3 శ్రీవిద్య. 4తేజ.5. జాకర్. 6 రిషి. 7 రాజు 8.సందీప్ హృదయపూర్వక అభినందనలు తెలిపిన ఎం.ఈ.ఓ మేడం శైలజ మేడం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో 8 మంది విద్యార్థులకు గురుకులాల్లో సీటు రావడం చాలా సంతోష నియమని తెలిపారు ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ గురుకులాల్లో సాధించడం టీచర్లకు గొప్పతనం అని కొనియాడారు వారు తరగతులు చెప్పడమే కాకుండా నవోదయ గురుకులాల్లో పిల్లలకు సబ్జెక్టు తెలుపుతూ విద్యను కూడా బోధించడం గర్వనియమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎం.ఈ.వో శైలజ ప్రధానోపాధ్యాయులు దిలీప్ కుమార్ బండ శ్రీనివాస్. ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# 13వ వార్డులో మిషన్ భగీరథ పైపు లైన్లు మరమ్మత్తులు



సామాజిక తెలంగాణ లక్షెట్టిపేట :-

లక్షెట్టిపేట పట్టణంలోని 13వ వార్డు లోని కోర్ట్ ఏరియాలో మిషన్ భగీరథ పైప్ లైన్ గత కొన్ని రోజులుగా పైప్ లైన్ పగలడంతో స్థానిక 13వ వార్డ్ కౌన్సిలర్ బిరుదుల సత్యనారాయణ గారి దృష్టికి తీసుకురావడంతో చైర్మన్ దొంత అంజలి నరసయ్య తెలుపగా జెసిబి సాయంతో తవ్వి మిషన్ భగీరథ పైప్ లైన్ ను సవరించడం జరిగింది అక్కడ ప్రజలు మిషన్ భగీరథ నీళు రాక చాలా ఇబ్బందిగా ఉంది ఈరోజు నీటి కొరతకు తావు లేకుండా చేసినందుకు చైర్మన్,వైస్ చైర్మన్, 13వ వార్డు కౌన్సిలర్ కు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో చైర్మన్ దొంత అంజలి నరసయ్య.వైస్ చైర్మన్ మోత్కూరి రాజేశ్వరి -వెంకట్ స్వామి గౌడ్. 13వ వార్డ్ కౌన్సిలర్ బిరుదుల సత్యనారాయణ 13వ వార్డు అధ్యక్షులు హాజీ మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# మేదర్వాడలో విద్యుత్ బలోపేతం - 100 ఖవాూ ట్రాన్స్ఫార్మర్‌ను 160 ఖవాూకి అప్‌గ్రేడ్






సామాజిక తెలంగాణ పత్రిక జమ్మికుంట ప్రతినిధి 25 మార్చ్

జమ్మికుంట మేదర్వాడ బస్టాండ్ వెనుక ప్రాంతంలో ఉన్న 100 ఖవాూ ట్రాన్స్ఫార్మర్‌ను 160 ఖవాూ సామర్థ్యంతో అప్‌గ్రేడ్ చేసి కొత్తగా ఫీడ్ అందించడం జరిగింది. వేసవికాలంలో విద్యుత్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో అంతరాయాలు లేకుండా ప్రజలకు నిరంతర విద్యుత్ సరఫరా కల్పించేందుకు ఈ చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ (టాజు) జమ్మికుంట మరియు వార్డు కౌన్సిలర్ చింతల శ్రీనివాస్ పాల్గొని ట్రాన్స్ఫార్మర్‌ను ప్రారంభించారు. ఈ అప్‌గ్రేడ్ ద్వారా ఆ ప్రాంత ప్రజలకు విద్యుత్ సమస్యలు తగ్గి, మెరుగైన సేవలు అందనున్నాయి.

www.samajikatelanganadaily.in APTEL/2011/39851
సామాజిక తెలంగాణ
జాతీయ తెలుగు దినపత్రిక
గురువారం 26-3-2026

## పెదప్రజలకు ఉచితంగా ఎలాంటి సమస్యకు అయినా పరిష్కారం చూపుతున్న మాతాజీ జయమ్మ గారు



సామజిక తెలంగాణ ప్రతినిధి మార్చ్ 25

శ్రీ శ్రీ శ్రీ నాగదేవత ఉపాసకురాలు జయమ్మ మాతాజీ జహీరాబాద్ నియోజకవర్గం బంగ్లా మీర్జాపూర్ గ్రామం బంగ్లా మీర్జాపూర్ లో వెలసినటువంటి జయమ్మ మాతాజీ ఎవ్వరికి సమస్య వున్నా ఆమె కఠోర దీక్షతో తన దైవ బలంతో ఎంతో మందికి మానసికంగా వృత్తిపరంగా ఆరోగ్య సమస్యలు ఉన్న ప్రతి ఒక్క సమస్యకు పరిష్కారం చూపుతూ ప్రజలచేత మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకొని జయమ్మ మాతాజీ డబ్బులకు ఆశపడకుండా ఒక్క రూపాయి తీసుకోకుండా జాతకం చెప్పేగలుగుతారు శత్రువుని కూడా మిత్రువుగా చేసేటటువంటి గ్రహణశక్తి కలదు ఎవరికి ఏ ఆపద వచ్చినా సేవాగుణం కలిగినటువంటి మాతాజీ భగవంతుని అనుగ్రహంతో ముక్కోటి దేవతల అనుగ్రహంతో ఎవరికి ఏ ఆపద వచ్చినా ముక్కుసూటిగా చెప్పేస్తుంది బంగ్లా మీర్జాపూర్ లో ఎప్పుడైనా అందుబాటులో ఉంటుందికావున ప్రతి ఒక్కరూ మాతాజీ గారిని కలవాలనుకునేవారు కలిసి ఎవరికీ ఏ ప్రాబ్లం ఉన్నా ఏ దోషమున్న అన్ని చెప్పగలుగుతుంది అటువంటి మాతాజీని అతి త్వరలో ఎవ్వరైనా కలవచ్చు కుటుంబ సమస్యలు నరదృష్టి గాని సంతాన సమస్యలు కాని వారికి గానీ ఆరోగ్య సమస్యలు ఉన్న వారికి గాని డబ్బు నిలకడ లేని వారికి గాని ఇంటి దోషాలు గాని మనిషి హెల్త్ ప్రాబ్లం గాని గ్రహణ శక్తితోచెప్పేస్తుంది మాతాజీని కలవాలి అనుకున్న వారు ఫోన్ చేసి వెళ్లొచ్చు.

## ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించి నాణ్యమైన విద్యను పొందాలి

- ఎంఈఓ మేక నాగయ్య








నల్గొండ బ్యూరో మార్చ్ 25 /సామాజిక తెలంగాణ/

తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి నాణ్యమైన విద్యను ఉచితంగా పొందాలని నకిరేకల్ ఎంఈఓ మేకా నాగయ్య తల్లిదండ్రులను కోరారు. ఈరోజు ఉదయం ప్రాథమిక ఉన్నత పాఠశాల చందంపల్లి ఆధ్వర్యంలో 2026 27 విద్యా సంవత్సరానికి గాను ముందస్తు అడ్మిషన్లను, బడిబాట ర్యాలీ కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ మాచర్ల చంద్రకళ యాదగిరి గారితో కలిసి ప్రారంభించి మాట్లాడారు. గత సంవత్సరం పాఠశాల విద్యార్థులకు విద్యా ప్రమాణాలను పెంచడంతోపాటు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సైన్సు ప్రయోగాలు వంటి అనేక కార్యక్రమాలను పాఠశాలలో విజయవంతంగా నిర్వహించారని, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేశామని, విద్యార్థుల ప్రగతిని పరిశీలించి గ్రామంలో ఉన్న బడి ఈడు పిల్లలందరినీ మన ఊరి ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని సూచించారు. గ్రామ సర్పంచ్ మాచర్ల చంద్రకళ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కనుకుంట్ల నవీన్ రెడ్డి ఏపిపిసి చైర్మన్ గాధగోని సృజన వార్డు సభ్యులు కలిమెర వెంకటస్వామి, ఆకారపు శైలజ, ఉపాధ్యాయులు వేదాంతం ఆదిత్య, భూపతి అనిత, వెల్మకంటి శ్రీహరి, ఎస్ అమరలింగా చారి, సిహెచ్ వరలక్ష్మి, మహిళా సంఘం నాయకులు చిట్యాల రేణుక, రాజేశ్వరి, గ్రామ పెద్దలు, ఆర్ విజయ్, వంగూరి నరసింహ, జోగయ్య, పాలడుగు పరమేష్, పాలడుగు పరిమళ, మాధగోని కళ్యాణి, శ్రీను తల్లిదండ్రులు మరియు విద్యార్థులు ర్యాలీలో పాల్గొన్నారు.ప్రధానోపాధ్యాయులు ఉ ఉపాధ్యాయులు ప్రాథమిక ఉన్నత పాఠశాల చందంపల్లి.

## గురుకుల సీట్లు సాధించిన విద్యార్థులకు ఘన సన్మానం



జగిత్యాల సామజిక తెలంగాణ జిల్లా ప్రతి నిధి

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం డబ్బా గ్రామ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు గురుకుల ప్రవేశాల్లో ప్రతిభ కనబరిచి మూడు సీట్లు సాధించారు. గొర్రె రూపేక్ష, వేముల రిషిత్, మునుగూరి సాకేత్ ఈ విజయాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా డబ్బా గ్రామ సర్పంచ్ పుప్పాల లక్ష్మి మహేష్, ఉప సర్పంచ్ రాపెల్లి మహేష్ ఆధ్వర్యంలో విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు తనుగుల రమేష్, వార్డ్ సభ్యులు, ఉపాధ్యాయులు కలిసి విద్యార్థులకు డిక్షనరీలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు బైండ్ల విశాల్, కనుక నాగరాజు, ముద్దం నరేష్, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు మండలజు అశోక్, అల్లకట్టు సత్యనారాయణ, చిలుముల రాజేష్, ఆడెపు నరేష్, అల్లాడి హరిప్రసాద్, బొల్లు శంకర్, జ్యోతి, తల్లిదండ్రులు సురేష్ శ్రావ్య, రాజేశ్వర్, వేముల మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# నూతన డీసీసీ సభ్యులకు కౌన్సిలర్ లకు ఘన సన్మానం

### రాబోయే 2029,ఎన్నికల్లో ఎమ్మెల్యే గా మరోసారి కుంభం అనిల్ కుమార్ రెడ్డి గ్రంధాలయం చైర్మన్ అవేస్ చిస్తీ





భువనగిరి,మార్చ్25 సామాజిక తెలంగాణ

భువనగిరి పట్టణం లోని ఎమ్మెల్యే, క్యాంపు,కార్యాలయం లో ఇటీవల నూతనం గా డీసీసీ,వైస్ ప్రెసిడెంట్ ప్రధాన కార్యదర్శి కార్యదర్శి లుగా ఎన్నికైన ఎస్సి, మైనారిటీ,లకు మరియు, వార్డు,కౌన్సిలర్ లకు యాదాద్రి భువనగిరి,జిల్లా గ్రంధాలయం చైర్మన్ అవేజురహేమాన్ చిస్తీ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి,పూల దండలు వేసి ఘనంగా సన్మానం చేయడం జరిగింది.ఈ సందర్బంగా జిల్లా గ్రంధాలయం చైర్మన్ మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వం,ప్రజాపాలన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి నేతృత్వంలోఎస్సి,ఎస్టీ బీసీ మైనారిటీ లకు అన్ని పదవులలో,సమన్యాయం జరుగుతుందని అన్నారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ లో కష్టపడి పని చేసే వారికి ఖచ్చితంగా పదవులు వస్తాయని ఎమ్మెల్యే కుంభం తెలిపారని అన్నారు.మరియు నూతనంగా,ఎన్నికైన వారు ఎమ్మెల్యే కుంభం నాయక త్వాన్ని బల పర్చాలని ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను గడప గడప కు తీసుళ్లాలని అన్నారు.అలాగే రాబోయే 2029ఎన్నికల్లో మరో సారి భువనగిరి ఎమ్మెల్యే గా కుంభం అనిల్ కుమార్ రెడ్డి ని గెలిపించుకోవాలని అన్నారు.ఈ సన్మాన కార్యక్రమం లో దళిత ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు బట్టు రాంచంద్రయ్య,బాబు రావు మజహర్,ఆబెద్ అలీ చుక్క స్వామి,షఫీక్ అహ్మద్ బబ్లు, జహంగీర్,అక్తర్,బుర్హన్ విగ్నేష్ బొంత నర్సింహా బబ్లు, జహంగీర్ ఈరపాక నర్సింహా యూనుస్ అజహర్ ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకులకు ఎంపికైన 14 మంది విద్యార్థులు. అభినందించిన ఉపాధ్యాయ బృందం




పాపన్నపేట, సామాజిక తెలంగాణ, మార్చి :25

పాపన్నపేట మండల కేంద్రంలోని శ్రీవిద్య పాఠశాల విద్యార్థులు గురుకుల ప్రవేశ పరీక్షల్లో ప్రతిభచాటారు.14 మంది విద్యార్థులు ఐదవ తరగతి అర్హత సాధించినట్లు. పాఠశాల ప్రధానో పాధ్యాయుడు రవీందర్ గుప్తా, కరస్పాండెంట్ నీటలాక్షప్ప, సుమన్,ప్రకటనలో తెలిపారు. గురుకుల ప్రవేశాల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరి 22న ప్రవేశ పరీక్షలు నిర్వహించగా శ్రీవిద్య పాఠశాల నుండి 15 మంది విద్యార్థిని విద్యార్థులు ప్రవేశ పరీక్ష రాయగా మొదటి విడతలో 14 మంది విద్యార్థులు ఐదవ తరగతికి అర్హత సాధించారు. కాగా విద్యార్థుల ర్యాంకు సాధించడం కోసం కృషిచేసిన ఉపాధ్యాయులు సునీత,దుర్గ, శీలా, అనురాధ, విలాస్, జ్యోతి రాజ్ ప్రధాన్,లను పాఠశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్ రవీందర్ గుప్తా, కరస్పాండెంట్లు నిటాలక్షప్ప,సుమన్, అభినందించారు. ఈ సందర్భంగా,విద్యార్థుల విజయానికి ఉపాధ్యాయుల కృషి ప్రధాన కారణమని వారు కొనియాడారు.విద్యార్థులు పట్టుదలతో చదివి గురుకుల పరీక్షల్లో ఎంపిక కావడం అభినందనీయమని రాబోయే రోజుల్లో మరింత కృషి చేసి తల్లిదండ్రులకు,పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు.

## సీసీ రోడ్ ప్రారంభించిన సర్పంచ్ వెంకటకృష్ణ



సామాజిక తెలంగాణ టేక్మాల్ ప్రతినిధి

మెదక్ జిల్లా టేక్మాల్ మండల్ మల్కాపూర్ గ్రామంలో మన యువ నాయకుడు గ్రామ సర్పంచ్ వెంకటకృష్ణ ఆధ్వర్యంలో ఎన్ఆర్ఈజీఎస్ సీసీ రోడ్ ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెంకటకృష్ణ ఉప సర్పంచ్ గణేష్ వార్డ్ సభ్యులు అనిత, మాధవి, మౌనిక మరియు మాజీ సర్పంచ్ హన్సిబాయి పాండ్య నాయక్ మరియు గ్రామ పెద్దలు వీర గౌడ్, దన్ సింగ్, రూప్సింగ్, శంకర్, వినోద్,సుదర్శన్, జీవన్, బన్సీలాల్, సురేష్, రాఘవులు, చందర్, రాజు, కిషన్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

## కార్మికులకు అన్యాయం జరిగితే సహించేది లేదు

### బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి




కూకట్పల్లి సామాజిక తెలంగాణ.

శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గోపన్నపల్లి తండా ఇండస్ట్రీ ఏరియా" రెడీమిక్స్ కంపెనీ"లో అజిత్ కుమార్ సింగ్ సెక్యూరిటీ వర్కర్ గా గత కొన్ని సంవత్సరాలుగా పని చేయడం జరుగుతుంది... ఏమి కారణం లేకుండా అజిత్ కుమార్ సింగ్ ని, డ్యూటీలో నుంచి తీసివేయడం జరిగింది... రెడీమిక్స్ సెక్యూరిటీ వర్కర్ అజిత్ కుమార్ సింగ్ కి సెప్టెంబర్, అక్టోబర్ రెండు నెలల వేతనం మొత్తం 32000/- వేల "పిఐపిఎల్ ప్రైవేట్ లిమిటెడ్" కంపెనీ వాళ్ళు ఇవ్వాల్సి ఉండగా ఆ డబ్బులు ఇవ్వకుండా, ఏదో రకంగా నిర్లక్ష్యం చేస్తూ కాలయాపన చేసుకుంటూ అజిత్ కుమార్ సింగ్ ని పట్టించుకోకపోవడం జరిగింది... అజిత్ కుమార్ సింగ్ రెడీ మిక్స్ సెక్యూరిటీ వర్కర్ కి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి కార్మిక మిత్రుల ద్వారా తెలుసుకొని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి అతని గురించి తెలుసుకొని రవి కార్యాలయం వద్దకు వెళ్లి సెక్యూరిటీ అజిత్ కుమార్ సింగ్ కి జరిగిన అన్యాయం చెప్పుకున్నారు, ఆ తర్వాత వెంటనే స్పందించిన, రవి హుటాహుటిన, "శేర్లింగంపల్లి గోపన్నపల్లి తాండ రెడీమిక్స్ కంపెనీ దగ్గరికి వెళ్లి సెక్యూరిటీ వర్కర్ కు రావలసిన వేతనం గురించి పలుమార్లు చర్చించి, అజిత్ కుమార్ సింగ్ కి మొత్తం సెప్టెంబర్, అక్టోబర్ రెండు నెలల వేతనం మొత్తం 32000/- వేల రూపాయలు ఇప్పించడం జరిగింది... అజిత్ కుమార్ సింగ్ సెక్యూరిటీ వర్కర్ మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన బి ఆర్ టి యు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు..

## నల్గొండ సి ఎస్ ని చూసి బంబేలు ఎత్తుతున్న కస్టమర్లు

నల్గొండ బ్యూరో మార్చ్ 25 /సామాజిక తెలంగాణ/

సింగిల్ ఫేస్ మీటర్ త్రీఫేస్ మీటర్ వాణిజ్య అవసరాలకు ఇచ్చినందుకు ఒక రేటు ఈ సిరీస్ లు వై సిరీస్ లు సోలార్ మీటర్లు కు ఒక రేటు ఇచ్చినందుకు ఒక రేటు సిఎసిలో ఏ ఈ తో పాటు ఆరుగురు సిబ్బంది ఉంటారు ఆ ఆరుగురు తో లావాదేవీలు చేస్తున్న సిఎస్సి ఏఈ ఒకవేళ ఒక ఇంటి న్యూ కనెక్షన్ మీటర్ కు ఎంత రేట్ అయితే ఆ ఆ కార్యాలయం ఏఈ గారికి అదే రేటు దండికుంటున్నారు ఒకవేళ కంజుమారు ఇదేమి రేటు సార్ అని అడిగితే మీకు ఆ పేపర్ లేదు ఈ పేపర్ లేదు అని సాకుతో రిజెక్ట్ చేస్తున్నాడు మీకు మల్ల ఒక సిక్స్ మంత్స్ దాకా టైం పడుతుందని మీటర్ రాదని ఆ ఆఫీస్ ఎంప్లాయిలతో బెదిరిస్తున్నారు లేనిచో మా పైన అధికారులు ఎవరూ లేరు ఎవరికైనా చెప్పుకోండి అంటున్నారు అంట సి ఏ సి కి వచ్చిన కస్టమర్లు. వాపోతున్నారు నోట్ గతంలో డివిజన్ ఆఫీసులో ఆ ఏఈ గారి పై పలుమార్లు ఆరోపణ వచ్చిన పట్టించుకోని అధికారులు

# పెన్షనర్స్ హక్కుల సాధనకై సబ్ కలెక్టర్ కు వినతిపత్రం అందజేత

**ఆర్మూర్,మార్చి 25 (సామాజిక తెలంగాణ):** ఆర్మూర్ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పెన్షనర్స్ సంఘ భవనం నుండి ర్యాలీగా వెళ్లి పెన్షనర్స్ హక్కుల సాధనకై సబ్ కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర పెన్షనర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ఆర్మూర్ విశ్రాంతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రాజేశ్వర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి జ్ఞానేశ్వర్,కోశాధికారి నవజీవన్,గౌరవ అధ్యక్షులు రాంరెడ్డి,జిల్లా కార్యదర్శి కరుణ సాగర్ రెడ్డి, రాఘవేందర్,స్టేట్ కౌన్సిలర్ పుష్పకర్ రావు,లు పాల్గొని వారు మాట్లాడుతూ 2026 జనవరి 1 కి ముందు తర్వాత పదవీ విరమణ పొందిన వారిని విభజిస్తూ ఈ విధంగా వర్గీకరణ చేయడం ద్వారా 7 వ వేతన సవరణ సంఘం ప్రయోజనాలను పరిమితం చేయాలనే ప్రయత్నాలను వ్యతిరేకిస్తూ పెన్షనర్స్ అందరూ నల్లబెడ్జులు ధరించి నిరసన తెలుపుతూ ఈ విధంగా విభజించి పాలించడం సరైన పద్ధతి కాదని ఒకే విధమైన సేవలు చేసిన ఉద్యోగుల మధ్య భేదభావాన్ని సృష్టించడం సరైన పద్ధతి కాదని మార్చ్ 25 ను నల్ల బ్యాడ్జీలు ధరించి



బ్లాక్ డే గా పాటించామన్నారు. పెన్షనర్స్ కు వయసు పెరిగే కొద్దీ ఆరోగ్య సమస్యలు,వైద్య ఖర్చులు పెరుగుతాయని ఆ సమయంలో పింఛన్ మీదనే పూర్తిగా ఆధారపడి జీవించవలసి వస్తుందని,ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన వాలిడిటీ చట్టాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని, లేకపోతే రానున్న కాలంలో ఈ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పెన్షనర్స్ యు.సాయన్న,మోహన్ రావు,నర్సిములు,నర్సయ్య, గంగాధర్, కోటేశ్వర్,సుధాకర్,ముత్తెన్న,ఎంసి ఓబన్న,జింధం నరహరి,బ్రహ్మయ్య ,రమేష్, సుదర్శన్,రామ్మూర్తి,సత్తయ్య, మల్కన్న,సదానంద్,దివాకర శర్మ,లింబాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అటవీ, రెవెన్యూ శాఖల తో సమీక్ష సమావేశం

**వివిధ రకాల భూ వివాదాలపై అధికారులతో చర్చ.. నిర్వహించిన సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్.**

**కల్లూరు, (మార్చ్ 25), సామాజిక తెలంగాణ.**

కల్లూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన అటవీ మరియు రెవెన్యూ శాఖల అధికారులతో విస్తృత స్థాయి సమగ్ర సమీక్ష సమావేశాన్ని సబ్ కలెక్టర్ నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ ప్రాంతాల్లో పెండింగ్‌లో ఉన్న భూ వివాదాలపై అధికారులతో సవివరంగా చర్చలు జరిపి, ప్రతి కేసు యొక్క స్వభావం, చరిత్ర, ప్రస్తుత స్థితి మరియు ఎదురవుతున్న సమస్యలను లోతుగా పరిశీలించారు. అదేవిధంగా, ఆయా వివాదాల పరిష్కారానికి తీసుకోవాల్సిన తక్షణ మరియు దీర్ఘకాలిక చర్యలపై కూడా విస్తృతంగా



సమీక్షించారు.సమస్యలను వేగవంతంగా మరియు సమర్థవంతంగా పరిష్కరించాలంటే అటవీ శాఖ అలాగే రెవెన్యూ శాఖల మధ్య సమన్వయం, సమాచార వినిమయం, పరస్పర సహకారం అత్యంత అవసరమని సబ్ కలెక్టర్ సూచించారు. ప్రతి కేసు విధి విధానాల ప్రకారం పారదర్శకంగా, నిష్పక్షపాతంగా విచారించి, నిర్దిష్ట కాలపట్టికలో పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. అదనంగా సంబంధిత భూ రికార్డులు, మ్యాపులు ఇతర పత్రాలను సమగ్రంగా సేకరించి, సక్రమంగా నిర్వహించడం ద్వారా వివాదాల పరిష్కారంలో స్పష్టత తీసుకురావాలని అన్నారు. పరిష్కారం వరకు ప్రతి కేసుపై నిరంతర అనుసరణ (ఫాలోఅప్) నిర్వహిస్తూ, పురోగతిని క్రమం తప్పకుండా సమీక్షించాలని అధికారులకు సూచించారు. అధికారులు బాధ్యతతో పనిచేసి ప్రజలకు త్వరితగతిన న్యాయం అందించేలా చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు.

# చెరువులలోని ఒండ్రు మట్టిని వ్యవసాయ భూములకే ఇవ్వాలి

**కుల నిర్మూలనా పోరాట సమితి**

**మక్తల్ మార్చి 25 (సామాజిక తెలంగాణ)** నారాయణపేట జిల్లాలోని ఆయా గ్రామాల చెరువులలోని ఒండ్రు మట్టిని ఈ వేసవిలో ఆయా గ్రామాల రైతాంగం సాగు చేసుకుంటున్న వ్యవసాయ భూములకు అందివ్వాలని కుల నిర్మూలన పోరాట సమితి నుండి ప్రభుత్వానికి మేము విజ్ఞప్తి చేస్తున్నాం సారవంతమైన ఒండ్రు ను వ్యవసాయ భూముల్లో వేయడం ద్వారా పంటల ఉత్పత్తి పెరుగుతుందని దీని ద్వారా రైతులకు మేలు జరుగుతుందని అందుకుగాను ప్రభుత్వం ఒండ్రు మట్టిని రైతుల వ్యవసాయ భూములకు ఇవ్వాలని మేము సూచిస్తున్నాం చెరువులలోని ఒండ్రు మట్టిని ఇటుక బట్టీలకు తరలింప చేయడాన్ని ఆపుదల చేయాలని (కేఎన్పిఎస్) కోరింది ప్రభుత్వమే చెరువులలో జెసిబిలను ఉంచి కావలసిన రైతులకు ఉచితంగా కోరిన వారి వ్యవసాయ భూములలో వేయించాలని వారు కోరారు గతంలో ప్రభుత్వం జెసిబిలను ఉంచి ఒండ్రు మట్టిని తవ్వి రైతుల ట్రాక్టర్లలో వేయడం జరిగిందని దాని ద్వారా అనేకమంది రైతులు తమ పంట పొలాల్లో వేసుకోవడం జరిగింది దీనితో భూములు సారవంతమై పంటల ఉత్పత్తి పెరిగిందని వారు సూచించారు తర్వాత ప్రభుత్వం ఈ విధానాన్ని రద్దు చేసి చెరువులలో మట్టిని తొలగించే కార్యక్రమానికి టెండర్లను పిలవడం ద్వారా ఒండ్రు పూర్తిగా వ్యవసాయ రంగానికి దూరం కాబడి ఇటుక బట్టీల పాలవ్వడం జరిగిందని వారు



తెలిపారు ఇటుక బట్టీలు అధికమై ఈ ప్రాంత వాతావరణం కలుషితమైపోతున్నదని పొలాల్లో ఒకవైపు ఇటుక బట్టిలను పెట్టించుకుని మళ్లీ అట్టి భూములకు రైతుబంధును కూడా పొందడం జరుగుతున్నదని దీని ద్వారా ప్రభుత్వం రెండు విధాలుగా నష్టపోవడం జరుగుతున్నది అని వారు తెలిపారు నారాయణపేట జిల్లాలో వ్యవసాయ భూముల్లో ప్రతి సంవత్సరం ఒకే రకమైన పంటను వేయడం జరుగుతున్నది దీని ద్వారా భూసారం దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు భూసారం పెంపొంది అధిక దిగుబడి రావడానికి ఒండ్రు మట్టి రైతులకు ఒక వరంగా ఉన్న సహజ సిద్ధమైన ఒక వనరు అట్టి వనరులను అన్నింటినీ ప్రభుత్వాలు వ్యాపారం కింద మార్చే పద్ధతులను తీసుకురావడం ద్వారా పెట్టుబడుదారులు వనరులను అన్నింటిని తన్నుకుపోవడం జరుగుతున్నదని వారు తెలిపారు నదులలో వాగులలో ఇసుకను చెరువులలోని ఒండ్రు రైతులకు దొరకకుండా పోవడంతో వ్యవసాయ రంగానికి తీవ్ర నష్టం కలుగుతున్నదని వారు వివరించారు దీనితో రైతులు పూర్తిగా పెస్టిసైడ్స్ మీద ఆధారపడే పరిస్థితులు దాపూరించయని వారు ఆరోపించారు నారాయణపేట జిల్లా కలెక్టర్ జిల్లా మొత్తంలో ఉన్న చెరువుల లోని ఒండ్రు మట్టిని ఇటుక బట్టీలకు కాకుండా వ్యవసాయ రంగానికి అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్కు ఒక లేఖ ద్వారా (కే ఎన్ పి ఎస్) విజ్ఞప్తి చేసింది రాష్ట్ర మంత్రి డా వాకిటి శ్రీహరి గారు అసెంబ్లీలో ఈ విషయంపై చర్చించి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చెరువులోని ఒండ్రు మట్టిని వ్యవసాయ భూములకు అందేటట్లుగా ప్రభుత్వం ద్వారా చర్యలు జరిగేటట్లుగా చూడాలని వారు విజ్ఞప్తి చేశారుఈ కార్యక్రమంలో కుల నిర్మూలనా పోరాట సమితి జిల్లా అధ్యక్షులు డి చంద్రశేఖర్ ఉపాధ్యక్షులు లింగన్న కార్యవర్గ సభ్యులు నర్సింగప్ప కొలిమి రాములు విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## కాసాని సహదేవ్ గౌడ్ మనవడు అయుక్త్ నామకరణం సందర్భంగా 300 మందికి మధ్యాహ్న మిత భోజన కార్యక్రమం



**మార్చ్ 25 సనత్ నగర్ (సామాజిక తెలంగాణ )** శ్రీనివాస సమాజ సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పార్థసారథి బి కే కూడా ఎస్ఆర్ నగర్ వారి ఆధ్వర్యంలో మధ్యాహ్న మిత భోజనం కార్యక్రమాన్ని సీనియర్ సిటిజన్ కౌన్సిల్ మాజీ అధ్యక్షులు ప్రస్తుత ప్రధాన సలహాదారులను కాసాని సహదేవ్ గౌడ్ వారి మనవడు.అయుక్త్ నామకరణం సందర్భంగా 300 మందికి మధ్యాహ్న మిత భోజన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు సీనియర్ సిటిజన్ సభ్యులు చిరంజీవి అయుక్త్ కు ఆశీర్వచనాలు చేశారు ఈ కార్యక్రమంలో లింగమయ్య ,ఎన్ రాములు, రాజలింగం గౌడ్, రఘురాములు ,మాణిక్యరావు పాటిల్, భద్రయ్య, సత్యనారాయణ, మాధవరావు, ఎం మాణిక్యరావు, వెంకటేశ్వరరావు, నారాయణరెడ్డి, కృష్ణారెడ్డి, పండరయ్య, అరవింద్ తదితరులు పాల్గొన్నారు

## కుర్మపల్లి పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు




**చింతపల్లి మార్చి25(సామాజిక తెలంగాణ) చింతపల్లి..** చింతపల్లి మండలంలోని ఎంపీపీఎస్ కుర్మపల్లి పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. పాఠశాల ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.పాటలు, నృత్యాలు, నాటికలతో విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యా అధికారి ఎన్. అంజయ్య, ప్రధానోపాధ్యాయులు మారెడ్డి నారాయణ రెడ్డి, కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్ రామావత్ లక్ష్మి, జెడ్పీహెచ్ఎస్ కుర్మపల్లి ప్రధానోపాధ్యాయులు పద్మాచారి, సర్పంచ్ కట్టా మహేష్, ఉప సర్పంచ్ పుప్పాల శ్రీశైలం పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంఈఓ అంజయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమన్వయంతో పాఠశాల అభివృద్ధి చెందుతోందని ప్రశంసించారు. సర్పంచ్, ఉప సర్పంచ్‌లు మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య 37 నుంచి 87కి పెరగడం అభినందనీయమని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా విద్య అందిస్తూ గ్రామ ప్రజల విశ్వాసాన్ని పొందుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రుల తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**జగిత్యాల, సామాజిక తెలంగాణ జిల్లా ప్రతినిధి** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం వేములకుర్తి గ్రామానికి చెందిన చిట్యాల సాయన్న అనారోగ్యంతో మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మెట్ పల్లి మెకానిక్ అసోసియేషన్ సభ్యులు మానవత్వాన్ని చాటుకున్నారు. కుటుంబానికి అండగా నిలుస్తూ రూ.25,000 ఆర్థిక సాయాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు భూస రాజేశ్వర్, ఉపాధ్యక్షుడు సమ్మన్న, క్యాషియర్ హరీష్, సభ్యులు సురేష్, బాబా, ఎస్.కే. మజార్, ఎం. సాయి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక డంపులు సీజ్



**పాపన్నపేట, సామాజిక తెలంగాణ, మార్చి:25** అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక డంపులను సీజ్ చేసిన రెవిన్యూ అధికారులు. మండలంలోని గాంధారి పల్లి గ్రామ పరిధి మంజీరా నది నుండి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలించి నిల్వ చేశారనే సమాచారం అందడంతో తహసీల్దార్ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు బుధవారం రెవెన్యూ అధికారులు ఆర్ ఐ సత్తు స్వామి, మంజుల, గ్రామంలో తనిఖీలు నిర్వహించి అక్రమంగా నిల్వ ఉంచిన సుమారు 30 ట్రాక్టర్ల ఇసుక 3 కుప్పలను సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని వారు హెచ్చరించారు.

# మనిషి

పచ్చి మట్టి కుండ మోస్తున్నాడు
నిప్పుల కుంపటిపై కూర్చున్నాడు
చుట్టూతా సంచారం కనిపిస్తే...
చిటపటలాడిపోతున్నాడు
కొద్దిపాటి అడ్డుంటే చాలూ...
నిప్పులు కక్కుతున్నాడు
ఎందుకో... మనిషి...
తనకు తానే బరువై పోయాడు
క్షణం పాటు నిలువలేకపోతున్నాడు
ఆతృత... ఆరాటం...
దూసుకుపోవాలనే వింత పోకడ
వెనక్కి చూసుకుంటే...
అర్థం లేని పరుగు కనిపిస్తుంది
ఓపిక లేని తత్త్వం బోధ పడుతుంది
రెడ్ క్యారిడార్ కోరిక బయల్పడుతుంది
మనిషి...
అస్సలు అవసరమే లేని...
ఒత్తిడిని తలపై మోస్తున్నాడు.



జన్ను సత్యనారాయణ. ఎం టెక్ ప్రముఖ కవి రచయిత సంఘ సేవకులు హైదరాబాద్.

# చిట్కుల్ లో శాస్త్రోక్తంగా శ్రీ సీత రామ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం





**ముగిసిన ద్విదినాత్మక ప్రతిష్ఠాపన క్రతువులు..**
**భక్తులకు దర్శనం ఇచ్చిన సీతా రాములు**
**.భక్తిశ్రద్ధలతో పాల్గొన్న గ్రామస్థులు, కాలనీ వాసులు, భక్తులు**





సామాజిక తెలంగాణ ప్రతినిధి.
ఆధ్యాత్మిక చింతనతో పాటు సామాజిక సేవలో ఎప్పుడూ ముందుండే మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ సొంత నిధులతో ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చిట్కుల్ జిటిఎన్ కాలనీలో నిర్మించిన శ్రీ హనుమ సమేత సీతా రామ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం కన్నులపండువగా ముగిసింది.గత నాలుగు రోజులుగా కొనసాగుతున్న ఈ ఆధ్యాత్మిక వేడుకల్లో భాగంగా, బుధవారం తెల్లవారుజాము నుండే వేద పండితులు శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం 9:43 గంటలకు మృగశిర నక్షత్ర యుక్త వృషభ లగ్న సుముహూర్తాన స్వామి వారి యంత్ర స్థాపన, బింబ స్థాపన, శిఖర స్థాపన ఘట్టాలను అత్యంత వైభవంగా పూర్తి చేశారు. అనంతరం మూర్తులకు ప్రాణ ప్రతిష్ఠ గావించి, నేత్రోన్మీలనము నిర్వహించారు.ఆలయ నిర్మాణంతో పాటు కాలనీలో భక్తి భావాన్ని పెంపొందించేందుకు నీలం మధు ముదిరాజ్ తీసుకున్న ఈ చొరవను కాలనీ వాసులు కొనియాడుతున్నారు. .విగ్రహ ప్రతిష్ఠాపన అనంతరం మూర్తులకు ప్రత్యేక కళా కుంభాభిషేకము, శ్రీ సీతారామ స్వామి దేవతా అర్చనలు నిర్వహించారు. మహానివేదన, మంగళ నీరాజనాల అనంతరం భక్తులకు రక్షాధారణ, తీర్థ ప్రసాద వితరణ చేపట్టారు. ఈ సందర్భంగా రామనామ స్మరణతో చిట్కుల్ పుర వీధులు మార్మోగాయి. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు, భక్తులు గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వేల్పుగొండ లో ఘనంగా ప్రారంభమైన శ్రీరామనవమి ఉత్సవలు

**మొదటి రోజు పలు పూజలు**
**అగ్ని హోమంలి**





సామాజిక తెలంగాణ టేక్మాల్ ప్రతినిధి
– మెదక్ జిల్లా ఆందోల్ నియోజకవర్గం టేక్మాల్ మండలం వేల్పుగొండ గ్రామం లోని రామచలం కొండపై వెలసిన దివ్యక్షేత్రం శ్రీ రామాలయ ఆలయం శ్రీ సీతా రాములు వారి 42వ కళ్యాణ మహోరీత్సవ ఉత్సవాలు ఈ నెల 25తేదీ నుండి 27వ తేదీ వరకు ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్ని రుస్తుంపేట శ్రీఆత్మనంద ఆశ్రమ పీఠాధిపతులు రాజయోగి వెంకట స్వామి దివ్య ఆశీస్సులతో ఇట్టి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. రామచలం కొండపై వెలసిన దేవత మూర్తులు గత కొన్ని దశాబ్దాలుగా భక్తులు అలనా పాలన చూస్తు కోరిన కోర్కెలు తీరుస్తూ భక్తుల పాలిట కొంగుబంగారమై వెలుగొలుతు వెలసిన దివ్యక్షేత్రం శ్రీ సీతారాముల క్షేత్రం 25తేదీన చైత్ర శుద్ధ సప్తమి బుధవారం ఉదయం గణపతి పూజ గోపూజ గురు పూజ స్వస్తి వచనము ఆకండ దీపారాధన అగ్ని ప్రతిష్ఠ హారతి తీర్థ ప్రసాదాలు నిర్వహిస్తారు. 26తేదీన చైత్ర శుద్ధ అష్టమి గురువారం పూజ గోపూజ శ్రీ రామ మూల మంత్రహవనము మన్య సుక్తా యాగము హారతి నిర్వహిస్తారు.27తేదిన శుక్రవారం ఉదయం బలిప్రధానం, గురుపూజ, గోపూజ, స్వామివారికి అభిషేకం, శ్రీరామ మూల మంత్ర వాహనము, పూర్ణాహుతి, గ్రామంలోని పురవీధుల గుండా బోనాల ఊరేగింపు, మధ్యాహ్నం సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించడం అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. రాత్రి సీతారాముల పల్లకి సేవ ఊరేగింపు ఉంటుంది. ప్రతిరోజు నిత్య అన్నదాన కార్యక్రమం ఉంటుంది. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఎత్తి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా ఆలయ కమిటీ సభ్యులు అన్నారు.

# సెయింట్ ఆంథోనీస్ పాఠశాలలో ఘనంగా నిర్వహించిన" యులిప్స్ స్కిల్ దర్బార్" కార్యక్రమం



సామాజిక తెలంగాణ ప్రతినిధి.

బుధవారం రోజున సంగారెడ్డి పట్టణంలోని స్థానిక శాంతినగర్ లో గల సెయింట్ ఆంథోనీస్ పాఠశాలలో విద్యార్థుల చేత యులిప్స్ స్కిల్దర్బార్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ ప్రతిభాపాటవాలను ఉపాధ్యాయుల సహాయ సహకారాలతో చక్కటి వ్రాతతో,అందమైన డ్రాయింగ్ తో వాళ్ళ మనోభావాలను అందరిముందు ప్రదర్శించి, చూపించారు.ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమేమిటంటే విద్యార్థులు ఈ అకాడమిక్ ఇయర్ లో నేర్చుకున్న విషయాన్ని ఇతరులకు తెలియజేయడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం. దీంట్లో భావవ్యక్తీకరణ, మనం జీవితంలో ఎలా ఎదగాలి, ఎలా ముందుకు సాగాలి అనేదే దీనియొక్క సారం.యూలిప్స్ వల్ల మనకు ఉపయోగం ఏమిటి అనే విషయాన్ని విద్యార్థులు తమభావవ్యక్తీకరణ వలన ప్రదర్శించి ఎదుటివారి కళ్ళకు కట్టినట్టుగా ప్రతి విషయాన్ని వాళ్లకు తెలియజేసి, వాళ్ళల్లో నిగూఢంగా దాగి ఉన్నటువంటి భావాలను ఇతరులతో పంచుకున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ఈ స్కిల్ దర్బార్ ద్వారా విద్యార్థుల్లో వచ్చిన మార్పులను గమనించి విద్యార్థి మునుముందు తమ జీవితంలో ఇంకెంతోముందుకు వెళు తున్నాడనే భావాన్ని వాళ్లు వ్యక్తపరిచారు. ఇలా చేయడం వల్ల విద్యార్థుల్లో నిగూఢంగాదాగి ఉన్నటువంటి మేధా సంపత్తి బయటకు వస్తుందని,ఇలా చేయడం వల్ల జీవితంలో ప్రతి విషయాన్ని ఆలోచించి ,ముందుకు అడుగు వేస్తారని వారు తమ అంతర్గతభావాన్నీ వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో సెయింట్ ఆంథోనీస్ విద్యాసంస్థల డైరెక్టర్ ఈ.విజయ్ కుమార్ రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ మరియు ప్రిన్సిపాల్, ఈ. అరుణా రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్, ప్రదీప్ లక్కిశెట్టి మరియు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం సెయింట్ ఆంథోనీస్ విద్యాసంస్థల అధినేత డా"ఈ. సొలోమోన్ రెడ్డి పర్యవేక్షణలో వారి శుభాశీస్సులతో జరిగింది. ఇందులో ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కంటెస్టెడ్ ఎమ్మెల్యే లంకాల దీపక్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిజేపి సీనియర్ నాయకులు పిట్ల మనోహర్



మార్చి 25 మూసాపేట్ (సామాజిక తెలంగాణ )
బిజెపి జూబ్లీహిల్స్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే లంకాల దీపక్ రెడ్డి జన్మదిన వేడుకలు బర్కత్పురా బిజెపి కార్యాలయంలో ఘనంగా జరిగాయి ఈ వేడుకలకు మూసాపేట్ డివిజన్ బిజెపి పూర్వ అధ్యక్షులు పిట్ల మనోహర్ పాల్గొని లంకాల దీపక్ రెడ్డికి శాలువాలతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ముందు ముందు మీరు మరెన్నో పదవులు చేపట్టాలని అమ్మవారి ఆశీస్సులు మీపై ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు, ఇంకా ఈ కార్యక్రమంలో మధుర నగర్ డివిజన్ బిజెపి పార్టీ అధ్యక్షురాలు అనంతలక్ష్మి, రహీమత డివిజన్ ఎస్టి మోర్చా అధ్యక్షులు కేతావత్ రమేష్ నాయక్ , ఎర్రగడ్డ డివిజన్ సీనియర్ నాయకురాలు మనవత్ జ్యోతి, మరియు బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# సమ్మక్క సారాలమ్మ ను దర్శించుకొన్న సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జ్ పూజాల హరికృష్ణ

**పూజల హరి కృష్ణ కు ఘనంగా స్వాగతం పలికి సన్మానం చేసిన ఆలయ అధికారులు**
**మేడారం సమ్మక్క--సారలమ్మ ఆదివాసి జాతరలో పవిత్ర దర్శనం చేసుకున్న**
**సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ ...**



(సామాజిక తెలంగాణ సిద్దిపేట బ్యూరో... లింగాల బాబు)
ఆదివాసీల ఆరాధ్య దైవాలైన సమ్మక్క సారలమ్మ తల్లుల సన్నిధిలో గాఢమైన భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు.అరణ్యాల మధ్య వెలసిన ఆ మహోన్నత శక్తి స్థలంలో ప్రజల సంక్షేమం, సిద్దిపేట నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు.సమ్మక్క సారలమ్మ తల్లులు అన్యాయానికి ఎదురు నిలిచిన ధైర్యానికి ప్రతీకలు... ఆదివాసి ఆత్మగౌరవానికి చిహ్నాలు... అలాంటి మహాశక్తి సన్నిధిలో హరికృష్ణ సిద్దిపేట ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించాలని ప్రార్థించారు.సిద్దిపేట నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదాలతో పూజల హరికృష్ణ ఎమ్మెల్యేగా గెలవాలని... ప్రజలకు మరింత సేవ చేసే స్థాయిలో మంత్రి పదవి అందాలని సమ్మక్క సారలమ్మ తల్లులను భక్తిపూర్వకంగా వేడుకున్నారు.

**సమ్మక్క సారలమ్మ తల్లుల ఆశీస్సులతో సిద్దిపేటలో మార్పు రావాలని...**

ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగాలని సంకల్పం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొమ్మల యాదగిరి,రాజబాహదూర్ రెడ్డి,పూజల గోపిక్రిష్ణ, మహిపాల్ రెడ్డి,కొంగ సాంబమూర్తి,ఎర్ర మహేందర్,యూత్ మండల అధ్యక్షులు అనిల్ రెడ్డి,వంశీ,తదితరులు పాల్గొన్నారు.

# తండ్రి కి తగ్గ కొడుకు

**చిన్ననాటి నుండే సేవ భావం నేర్పిస్తున్న తండ్రి**
**జర్నలిస్ట్ ఇస్తియాక్ అహ్మద్**

**మొహమ్మద్ మొఖ్తార్ జన్మదిన సందర్భంగా తాను చదవుకుంటున్న విజ్ఞాన్ పాఠశాల లొ,నోట్ బుక్స్ పెన్సిల్స్ చాక్లెట్స్ పంపిణి**








**భువనగిరి ,మార్చ్ 25సామాజిక తెలంగాణ** తండ్రికి తగ్గ కొడుకు ఎల్కేజీ,నుండే సేవ భావం అలవాటు చేసుకున్న మహమ్మద్ ముఖ్తర్ అహ్మద్ తన,పుట్టినరోజు సందర్భంగా తాను చదువుకుంటున్న విజ్ఞాన్ పాఠశాల లొ తన తోటి విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్సిల్స్లు,ఈ సందర్భంగా విజ్ఞాన్ స్కూల్ కరస్పాండెంట్ జలంధర్ రెడ్డి మాట్లాడుతూ తండ్రికి తగ్గ కొడుకు సేవా భావం ఇలాగే కొనసాగిం చాలని,మనస్ఫూర్తిగా కోరుకుంటూ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా తమ పాఠశాల లొ విద్యార్థులకు చిన్ననాటి నుండే,సేవభావం కలిగి ఉండాలని ఇతరులకు సేవ చేసే గుణం,అలవర్చు కోవాలని నేర్పస్తున్నామని మానవ సేవే మాధవ సేవ అని అన్నారు.

# తైబజార్ వేలం వాయిదా పడింది



**ఆర్మూర్,మార్చి 25 (సామాజిక తెలంగాణ):** ఆర్మూర్ మున్సిపల్ లో బుధవారం జరిగిన తైబజార్ వేలం వాయిదా పడింది.మున్సిపల్ కమిషనర్ తై బజార్ వేలానికి ఆహ్వానించగా అహ్మద్,మరో వ్యక్తి టెండర్లు వేసి పోటీపడ్డారు.అయితే 2025 సంవత్సరంలో తైబజార్ వేలం రూ.30 లక్షలు పాట పాడిన దక్కించుకున్న షఫీ రూ. 15 లక్షలు మున్సిపల్ కు చెల్లించలేదు.అన్న షఫీ మున్సిపల్ కు రూ. 15 లక్షలు బకాయి ఉండగా తమ్ముడు అహ్మద్ తైబజార్ టెండర్లు వేశారు. కుటుంబ సభ్యుడు మున్సిపల్ కు బకాయి ఉన్నట్లయితే ఆ కుటుంబానికి చెందిన వ్యక్తి వేలం పాటలో పాల్గొనరాదని నిబంధన మేరకు మున్సిపల్ అధికారులు వేలం పాటను వాయిదా వేశారు.గతంలో తై బజార్ వేలం డబ్బులు శివ చెల్లించకపోవడంతో మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయడానికి కమిషనర్ ఎన్ఓసి ఇవ్వలేదు.ఈ లెక్కన కుటుంబానికి చెందిన షఫీ బకాయి ఉన్నందున తమ్ముడు అహమ్మద్ వేలంపాటలో పాల్గొనడానికి అర్హుడా కాదా అన్నది ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తిరిగి నిర్వహిస్తామని మున్సిపల్ అధికారులు తెలిపారు.ఈ వేలం పాటలో మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్, మున్సిపల్ రెవెన్యూ అధికారి ఉమాదేవి,సీనియర్ అసిస్టెంట్ శేఖర్,అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్షనర్ల భద్రతపై ఆందోళన కేంద్ర చట్టానికి వ్యతిరేకంగా నిరసన



**జగిత్యాల, సామాజిక తెలంగాణ జిల్లా ప్రతినిధి:** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 25-03-2025 నాటి చట్టం పెన్షనర్ల హక్కులను దెబ్బతీసేలా ఉందని ఆగ్రహం వ్యక్తం చేస్తూ తెలంగాణ రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మెట్ పల్లి పట్టణంలో పెన్షనర్లు నిరసన వ్యక్తం చేశారు. ఆర్డీఓ కార్యాలయం ఎదుట నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు తమ సమస్యలను వెల్లడిస్తూ, చట్టాన్ని తక్షణమే ఉపసంహరించాలని డిమాండ్ చేస్తూ ఆర్డీఓకు వినతిపత్రం సమర్పించారు. సంఘం నాయకులు మాట్లాడుతూ, ఈ చట్టం అమలైతే పెన్షనర్ల జీవన భద్రత దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ చట్టంపై పునరాలోచన చేయాలని కోరారు. కార్యక్రమంలో మెట్టుపల్లి ఎస్ టిఓ కార్యదర్శి నందగోపాల్, కోశాధికారి చిన్నయ్య, అసోసియేట్ అధ్యక్షుడు నర్సయ్య, కొండగట్టు, గంద్ర ఆనందరావుతో పాటు అధిక సంఖ్యలో పెన్షనర్లు పాల్గొన్నారు.

.

# నల్లగొండ జిల్లాలో దారుణం కన్న కూతురినే విక్రయించిన కసాయి తండ్రి






**నల్లగొండ( సామాజిక తెలంగాణ) ఫిబ్రవరి 25** జిల్లాలోని పెద్ద అడిశర్లపల్లి మండలం, పెద్దగట్టు గ్రామంలో ఆలస్యంగా వెలుగుచూసిన ఒక దారుణ ఘటన స్థానికంగా కలకలం రేపుతోంది. డబ్బుల ఆశతో ఒక తండ్రి తన పసికందును అక్రమంగా విక్రయించాడనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దగట్టు గ్రామానికి చెందిన ఒక మహిళ పసికందును ప్రసవించిన అనంతరం మృతి చెందింది. తల్లి లేని ఆ బిడ్డను త్రిపురారం మండలం, బడాయిగడ్డ తండాకు చెందిన తండ్రి ధనావత్ మధు సంరక్షణలో ఉంచారు. అయితే, ఆ పసికందుపై కన్న తండ్రికి లేని ప్రేమ డబ్బుపై పుట్టింది. మధ్యవర్తిగా యం. బాలు అనే వ్యక్తి సహకారంతో ఆ పసికందును అక్రమంగా విక్రయించాడని చిన్నారి అమ్మమ్మ, తాతయ్యలు ఆరోపిస్తున్నారు.పసికందు ఎక్కడ అని కుటుంబ సభ్యులు నిలదీయగా, “పాప చనిపోయింది” అంటూ మధు పొంతన లేని సమాధానం చెప్పడంపై అనుమానాలు మరింత బలపడ్డాయి. గతంలోనే ఈ విషయంపై బాలల సంక్షేమ సమితికి (జఔజ) ఫిర్యాదు చేసినప్పటికీ, సరైన స్పందన రాలేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.జిల్లా ప్రజావాణిలో కలెక్టర్‌కు విన్నవించుకున్న బాధితులు, ఈ అక్రమ శిశు విక్రయంపై పూర్తిస్థాయి విచారణ జరిపించాలని కోరారు.పాప నిజంగానే చనిపోయిందా లేక ఇతర ప్రాంతాలకు అక్రమంగా తరలించారా అనే కోణంలో పోలీసులు విచారణ చేపట్టాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# సీతారాముల కళ్యాణోత్సవ ఏర్పాట్ల పరిశీలన



**మక్తల్ మార్చి 25 (సామాజిక తెలంగాణ)** శ్రీరామనవమి పండుగ సందర్భంగా మక్తల్ పట్టణంలోని రామ్ లీలా మైదానంలో మంత్రి వాకిటి శ్రీహరి సూచనల మేరకు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీతారాముల కళ్యాణోత్సవానికి సంబంధించిన ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి బుధవారం ఉదయం మక్తల్ టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ అల్కూరి రవికుమార్ గోవిందరావు తదితరులు ఏర్పాట్లను పరిశీలించారు గతంలో ఎన్నడూ లేనంతగా సకలహంగులతో భారీ స్థాయిలో ఈనెల 27వ తేదీన రామ్ లీలా మైదానంలో సీతారాముల కల్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు మంత్రి వాకిటి శ్రీహరి అధికారులకు ఇప్పటికే సూచనలు చేశారని అందుకు తగిన విధంగా ఏర్పాట్లు జరుగుతున్నాయని అన్నారు ప్రతి ఏటా నిర్వహించే రాములోరి కళ్యాణానికి మక్తల్ పట్టణం నుంచే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుంచి సైతం పెద్ద ఎత్తున తరలివచ్చి కళ్యాణోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# వైద్యాధికారులచే బీసీ గురుకులంలో మెగా వైద్య శిబిరం





**నాగార్జునసాగర్ మార్చి 25 సామాజిక తెలంగాణ** రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా నల్గొండ జిల్లా వైద్యాధికారులచే బీసీ గురుకుల పాఠశాలలో మెగా వైద్య శిబిరం బుధవారం నిర్వహించారు. ఈ హెల్త్ క్యాంపును ప్రిన్సిపల్ రవికుమార్ ఆధ్వర్యంలో వైద్యాధికారులు ప్రారంభించారు. ఈ సందర్భంగా రాంబాబు, చిన్నపిల్లల డాక్టర్ మంగుతా, డాక్టర్ రజిత, కంటి నిపుణులు డాక్టర్ మానస, డెంటల్ డాక్టర్ నాగజ్యోతి పాల్గొని 600 మంది విద్యార్థులకు మూడు రకాల పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సునీత,లలిత హెల్త్ సూపర్వైజర్ రజిని, తదితరులు పాల్గొన్నారు.

# నీటిపారుదల,రెవెన్యూ అధికారుల సంయుక్త సర్వే



**ఆర్మూర్,మార్చి 25 (సామాజిక తెలంగాణ):** ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ లో నిజాంసాగర్ సబ్ కాలువ స్థలంలో ఇంటి నిర్మాణం చేసిన విషయమై నీటిపారుదల శాఖ ఏఈ నాగరాజు,రెవెన్యూ మండల సర్వేయర్ రత్నాకర్ ఆధ్వర్యంలో బుధవారం సంయుక్త సర్వే చేశారు. పెర్కిట్ లోని నిజాంసాగర్ సబ్ కాలువ డిస్ట్రిబ్యూటరీ నెంబర్ 82/2/1 కు చెందిన కాల్వ స్థలంలో ఇంటి నిర్మాణం చేశారనే ఫిర్యాదు మేరకు నీటిపారుదల,రెవెన్యూ శాఖల అధికారులు పరిశీలన చేశారు.కాల్వ స్థలంలో ఇంటి నిర్మాణం విషయమై కొలతలు నిర్వహించి సర్వే చేశారు.ఈ సందర్భంగా నీటిపారుదల శాఖ ఏఈ నాగరాజు మాట్లాడుతూ రెండు శాఖల సంయుక్త ఆధ్వర్యంలో కాలువ స్థలాన్ని సర్వే చేశామన్నారు.ఇంటి నిర్మాణం కాల్వ స్థలంలో జరిగిందా లేదా అన్నది పరిశీలిస్తామన్నారు.కాల్వకు చెందిన బఫర్ జోన్ లో నిర్మాణం చేసిన నోటీసులు జారీ చేస్తామని తెలిపారు.

# జిల్లాలో పెట్రోల్,డీజిల్ కొరత లేదు

**ఏలాంటి వదంతులను నమ్మవద్దు**
**జిల్లాపోలీస్ కమిషనర్ వెల్లడి**



**ఆర్మూర్,మార్చి 25 (సామాజిక తెలంగాణ):** జిల్లాలో పెట్రోల్,డీజిల్ కొరత లేదని నిజామాబాదు పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య,ఐపిఎస్ స్పష్టం చేశారు.సోషల్ మీడియాలో ప్రచారంలో ఉన్న వదంతుల కారణంగా ప్రజలు ఆందోళనకు గురవుతూ ఒకేసారి పెద్ద సంఖ్యలో పెట్రోల్ బంకులకు వెళ్లి వాహనాల్లో ఫుల్ ట్యాంక్ నింపించుకోవడం వల్ల అనవసర రద్దీ,అంతరాయం ఏర్పడుతున్నదని తెలిపారు.జిల్లాలోని అన్ని పెట్రోల్ బంకుల్లో సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయని సరఫరా కూడా నిరంతరంగా కొనసాగుతున్నదని పేర్కొన్నారు.ఎటువంటి కొరత పరిస్థితి లేదని,ప్రజలుఅవసరానికి మించి ఇంధనం నిల్వ చేసుకోవద్దని సూచించారు.అలా చేయడం వల్ల ఇతరులకు అసౌకర్యం కలుగుతుందని తెలిపారు.సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాలను నమ్మకూడదని,నిర్ధారించని సమాచారాన్ని షేర్ చేయడం ద్వారా గందరగోళం సృష్టించవద్దని పోలీస్ కమీషనర్ విజ్ఞప్తి చేశారు.జిల్లాలో శాంతిభద్రతలు కాపాడేందుకు పోలీసులు అప్రమత్తంగా ఉన్నారని వదంతులు వ్యాప్తి చేయడం లేదా ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే చర్యలు చేపడితే సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# సీతారాముల కళ్యాణం చూతము రారండి

**ముస్లాపూర్ గ్రామంలో సీతారామ కళ్యాణ ఉత్సవం**




**సామాజిక తెలంగాణ ప్రతినిధి** భగవత్,భాగవతాచార్యులకు, భగవత్ బంధువుల కు, భక్తజన పరివారానికి తెలియ జేయునది: అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడు, దేవదేవుడై సీతా, లక్ష్మణ, హనుమత్ సమేతుడైన శ్రీ రామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం (శ్రీరామనవమి) భద్రాచలం దేవాలయం ప్రామాణికంగా “చైత్ర మాసే సితే పక్షే నవమ్యాన్ చ పునర్వసు మధ్యాహనే కర్కట లగ్నే జాతో రామ స్వయం హరి”తేదీ:27-03-2026 నాడు మధ్యానం జరుగునని తెలుపుటకు సంతోషిస్తున్న ము. దీనికి గాను అధికారులు,అనధికారులు, భక్త జన సందోహం అన్నదాన కార్యక్రమంలో గానీ, టెంట్హౌస్, పువ్వు ల డాకోరేషన్, లైట్లు, జండాలు ఈ కార్యక్రమాలకు తమవంతు సేవా సహకారాలు అందించి ముఖ్యంగా యువకులు ముందుకు వచ్చి స్వామి వారి కల్యాణోత్సవం దిగ్విజయ్ మొనర్చి, స్వామి వారి మంగళాశాసనాలకు పాత్రులు కాగలరు. శ్రీమన్నారాయణ శ్రీ సీతా రామ చంద్ర స్వామి వారి దేవాలయం

# “పెట్రోల్ పరేషాన్ వద్దు అంతా ఉత్త ముచ్చట్లే

**- స్టాక్ ఫుల్ ఉందన్న” హెచ్‌పీసీఎల్!**
**- పెట్రోల్ బంకుల వద్ద భారీ క్యూలైన్లు..**
**ఆందోళనలో వాహనదారులు. ఎందుకిలా.**






(సామాజిక తెలంగాణ సిద్దిపేట బ్యూరో... లింగాల బాబు)

- పెట్రోల్, డీజిల్ కొరత దృష్ట్యా పెట్రోల్ బంక్‌లకు పోటెత్తిన వాహనదారులులి
- సిద్దిపేట పట్టణ ప్రాంతాల్లో పెట్రోల్ బంక్‌ల దగ్గర భారీగా క్యూ కట్టిన వాహనదారులులి
- సిద్దిపేట లోని ఓ పెట్రోల్ బంకులో వాహనదారులు పెద్ద సంఖ్యలో క్యూ కట్టారు. పెట్రోల్ బంక్ ల లో వాహనాలు నిలిచిపోయాయి.
- పలు పెట్రోల్ బంక్‌లలో నో స్టాక్ బోర్డులు దర్శనం...
- దేశంలో గ్యాస్, పెట్రోల్ కొరత లేదు.

కావాల్సినంత గ్యాస్,పెట్రోల్ అందుబాటులో ఉంది.
అసత్య ప్రచారాన్ని ఖండించిన ఉన్నతాధికారులు.
సోషల్ మీడియా వదంతులను నమ్మకండి
పెట్రోలు, డీజిల్ కొరత లేనేలేదు

ఆయిల్ సంస్థల వద్ద అవసరానికి సరిపడ పెట్రోలు, డీజిల్ నిల్వలున్నాయి.

ఈ మేరకు పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ స్పష్టం చేసింది.

ఆయిల్ సరఫరాలోనూ ఇబ్బందుల్లేవు.

పెట్రోలు, డీజిల్ సరఫరా నిరాటంకంగా కొనసాగుతోంది.

ప్రభుత్వం ఆయిల్ నిల్వలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోంది.

ముఖ్యంగా పెట్రోల్, గ్యాస్ కొరత తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు, నిల్వల నిర్వహణపై చర్చ ఇంధన కొరతపై వస్తున్న వార్తలను ఖండించిన తెలంగాణ పెట్రోలియం అసోసియేషన్‌నూజా, Xూజూ, ధ్రూజూ పెట్రోలియం కంపెనీల్లో సరిపడా నిలువలు ఉన్నాయని ప్రకటనపెట్రోల్, డీజిల్ నిల్వలు చేసుకోవద్దని, అవసరానికి తగ్గట్టు పెట్రోల్ కొనుగోలు చేయాలని ప్రజలకు విజ్ఞప్తి.ఓవైపు బంకు సిబ్బంది పెట్రోల్ కొరత లేదని చెబుతున్నా కొన్ని ప్రాంతాల్లో నో స్టాక్ బోర్డులు కనిపిస్తున్నాయని వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. దీంతో ముందస్తు ఫిల్లింగ్ కోసం పెట్రోల్ బంకులకు క్యూ కడుతున్నారు వాహనదారులు. ముందు జాగ్రత్తగానే ట్యాంకులు ఫుల్ చేయించుకుంటున్నామని వాహనదారులు చెబుతున్నారు. వాహనదారులు పెట్రోల్ బంక్ దగ్గర క్యూలో ఉన్నారు. పెట్రోల్ కొరత భయంతోనే తాము బంకుల దారి పట్టామని వాహనదారులు చెబుతున్నారు. దీనిపై తెలంగాణ పౌరసరఫరాల శాఖ స్పందించింది. పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ కొరత లేదని స్పష్టం చేసింది. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదంటున్నారు.

# యూత్ కాంగ్రెస్ ను బూత్ స్థాయిలో పటిష్టం చేయాలి

**కష్టపడి పనిచేసే వారికి జిల్లా కమిటీలో అవకాశం**
**యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి**




నల్గొండ బ్యూరో మార్చ్ 25 /సామాజిక తెలంగాణ/
నల్లగొండ: జిల్లావ్యాప్తంగా యూత్ కాంగ్రెస్ ను బూత్ స్థాయిలో పటిష్టం చేయాలని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి అన్నారు బుధవారం నల్గొండలోని శ్రీనగర్ కాలనీలో గల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ జిల్లా సమావేశం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ పటిష్టం కోసం పార్టీ రేణులందరూ కష్టపడి పని చేయాలని సూచించారు.యూత్ కాంగ్రెస్ లో పనిచేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందే విధంగా కృషి చేయాలని పేర్కొన్నారు.

సమర్థవంతంగా పనిచేసే యూత్ కాంగ్రెస్ నాయకులకు జిల్లా కమిటీలో, రానున్న జెడ్పిటిసి,ఎంపిటిసి ఎన్నికలలో అవకాశం లభిస్తుందని అన్నారు. యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కొర్ర రామ్ సింగ్, రాష్ట్ర కార్యదర్శులు చంద్రిక, పాలడుగు నాగార్జున మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రజల మధ్యలో ఉంటూ సామాజిక సేవతోపాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందే విధంగా చూడాలన్నారు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున యూత్ కాంగ్రెస్ నాయకులకు కూడా







వివిధ పదవులలో అవకాశం లభిస్తుందని అన్నారు యూత్ కాంగ్రెస్ అంటేనే బ్రాండ్ అని, ఇక్కడ సమర్థవంతంగా పనిచేసిన నాయకులకు కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం లభిస్తుందని తెలిపారు స్థానిక నాయకత్వంతో సమన్వయం చేసుకుంటూ యూత్ కాంగ్రెస్ పటిష్టత కోసం పనిచేయాలని కోరారు. గత 10 ఏండ్లు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని విస్మరించిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ లో పనిచేస్తూ కార్పోరేటర్ గా గెలుపొందిన మామిడి కార్తీక్, సర్పంచిగా గెలుపొందిన కొర్ర రామ్ సింగ్ నాయక్ లను ఈ సందర్భంగా సన్మానించారు

ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు, అసెంబ్లీ కన్వీనర్లు శ్రీకాంత్ గౌడ్, ఎండి అజార్, ఏనుగు రఘుమారెడ్డి,సాయి, భాను,మౌనిక,మల్ రెడ్డి భానుచందర్ రెడ్డి, కెవిఆర్ సతీష్,అబ్బన బోయిన రామకృష్ణ, బొడ్డుపల్లి రాజేష్, మంచి కంటి సిద్ధార్థ,రాము తదితరులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ నాయకుల అక్రమ అరెస్ట్



మందమర్రి మార్చి 24: (సామాజిక తెలంగాణ)
బిఆర్ఎస్ పార్టీ ఇచ్చిన అసెంబ్లీ ముట్టడి పిలుపు ను పురస్కరించుకొని మందమర్రి పట్టణంలోని బిఆర్ఎస్ నాయకులు ఛలో అసెంబ్లీకి వెళ్లకుండా ముందస్తుగా అరెస్ట్ చేసి పట్టణ పోలీస్ స్టేషన్ కు తరలించారు.రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన 6 గ్యారంటీలు,420 హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ మంగళవారం అసెంబ్లీ ముట్టడికి పిలుపు నివ్వగా పట్టణంలోని బిఆర్ఎస్ నాయకులు హైదరాబాద్ కు వెళ్లకుండా సోమవారం రాత్రి అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ అర్ధరాత్రి అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండించారు.ప్రజా ప్రభుత్వం లో ఎవరైనా స్వేచ్ఛగా తమ నిరసనలు తెలుపవచ్చు అని స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన మాటలు, మాటలకే వరకే పరిమితం అయ్యాయని విమర్శించారు.అక్రమ అరెస్టు ల ద్వారా ప్రజా వ్యతిరేకత నుండి ప్రభుత్వం తప్పించు కోలేదని వారు పేర్కొన్నారు.అక్రమ అరెస్టుల ద్వారా ప్రభుత్వాన్ని ఎన్నో రోజులు నడపలేరని వారు హితవు పలికారు.ప్రభుత్వం ఇకనైనా మేల్కొని 6 గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించి ,420 హామీలు అమలు చేయాలని కోరారు. కాగా అరెస్ట్ అయిన వారిలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొంగల తిరుపతిరెడ్డి,తోట సురేందర్,మాసు వెంకటేష్ ,అఖిలేష్ పాండే, మొగరం శ్రీనివాస్,ఉప్పాల సత్యనారాయణ, ఉన్నారు.

# దేవుడు అందరికీ సమానమే

**- సిద్ధేశ్వరానందగిరి మహారాజ్**
**- జహీరాబాద్**



సామాజిక తెలంగాణ ప్రతినిధి మార్చ్ 25
దేవుడు అందరికీ సమానంగా కరుణ చూపుతాడని, మనమందరం భారత్‌మాత సంతానమని పరస్పరం గౌరవించుకోవాలని మహామండలేశ్వర్ బర్దిపూర్ దత్తగిరి ఆశ్రమ పీఠాధిపతి సిద్ధేశ్వరానందగిరి మహారాజ్, తెలంగాణ రాష్ట్ర సామాజిక సమరసత కన్వీనర్ అప్పల ప్రసాద్ జీ అన్నారు.మంగళవారం రాత్రి బర్దిపూర్ గ్రామానికి చెందిన సుశీలమ్మ, పెంటప్ప దంపతుల ఇంట్లో నిర్వహించిన పూజా కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమానత్వం, సోదరభావం ప్రతి ఒక్కరిలో పెంపొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మచునూర్, బర్దిపూర్ గ్రామాలకు చెందిన పలువురు పాల్గొన్నారు.

# శ్రీరామనవమికి సీతారామ క్షేత్రం ముస్తాబు

**- రాములవారి కళ్యాణానికి సర్వం సిద్ధం**
**- హాజరుకానున్న పీఠాధిపతులు**



జహీరాబాద్ సామాజిక తెలంగాణ ప్రతినిధి మార్చ్ 25
ప్రకృతి రమణీయత మధ్య ఆకుపచ్చని అటవీ ప్రాంతంలో వెలసిన సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం ఏడాకులపల్లి శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఈనెల 27న సందర్భంగా భక్తులతో కిటకిటలాడనుంది. దేవస్థానానికి వచ్చే భక్తుల కోసం భారీ ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తెలిపారు.ఉత్సవాల సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించడంతో పాటు పల్లకి సేవను ఘనంగా నిర్వహించనున్నారు. మధ్యాహ్నం శ్రీసీతారామచంద్రస్వామి కళ్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఉదయం సుప్రభాతం, తోమాల సేవ, నిత్యార్చనలు, హోమాలు, హరినామ సంకీర్తనలు, అన్నదానం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ ఉత్సవాలకు బర్దిపూర్ దత్తగిరి ఆశ్రమ పీఠాధిపతి 1008 మహామండలేశ్వరులు సిద్దేశ్వరానందగిరి మహరాజ్, తంగేడు పల్లి కోటి లింగేశ్వర మఠం పీఠాధిపతి 108 శివయోగి శివచార్య మహాస్వామి, కుప్పా నగర్ -చిలేపల్లి మల్లన్న గట్టు ఆశ్రమ పీఠాధిపతి బసవలింగ అవధూత హాజరుకానున్నట్లు తెలిపారు. శ్రీరాముని భక్తులు, హిందూ బంధువులందరూ ఈ ఉత్సవాలను విజయవంతం చేయాలని నిర్వాహకులు భక్తులకు విజ్ఞప్తి చేశారు.

## మందమర్రిలో ‘అరైవ్ అలైవ్’ ప్రచార కార్యక్రమం

**రహదారుల ప్రమాదాలు నివారించాలి**
**బెల్లంపల్లి ఏసిపి వి.కిరణ్ కుమార్**



మందమర్రి సామాజిక తెలంగాణ ప్రతినిధి మార్చ్ 25
రహదారులపై ప్రమాదాల నివారణలో పెట్రోలింగ్ పార్టీలది అత్యంత కీలక పాత్ర అని బెల్లంపల్లి ఎసిపి వి.కిరణ్ కుమార్ తెలిపారు.జాతీయ రహదారి భద్రత లక్ష్యంగా చేపట్టిన ‘అరైవ్ అలైవ్’ ప్రచార కార్యక్రమంలో భాగంగా బుధవారం మందమర్రి పట్టణంలోని టోల్ ప్లాజా వద్ద ఎన్హెచ్ఏఐ పెట్రోలింగ్ బృందాలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణికుల ప్రాణాలను కాపాడటమే ప్రథమ కర్తవ్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలన్నారు.విధి నిర్వహణలో సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహ రించాలని సూచించారు.ప్రమాదాలు జరిగిన వెంటనే స్పందించి, క్షతగాత్రులను సకాలంలో ఆసుపత్రికి తరలించి వైద్య సహాయం అందించేలా చూడాలన్నారు.ప్రమాదాల నివారణలో బాగంగా రహదారిపై నిలిచిపోయిన వాహనాల వల్ల ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ మరింత ముమ్మరం చేయాలని,వేగ పరిమితిని మించిన వాహనదారులను గుర్తించి హెచ్చరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మందమర్రి సీఐ పర్స రమేష్,ఎస్ఐ గోపతి నరేష్,కాసిపేట ఎస్ఐ, ఎన్హెచ్ఏఐ సిబ్బంది,సంబంధిత విభాగాల ప్రతినిధులు, పాల్గొన్నారు.


# సీసీ రోడ్డు పనులు ప్రారంభం



**పాపన్నపేట, సామాజిక తెలంగాణ, మార్చి: 25**
పాపన్నపేట మండల పరిధిలోని కుర్తివాడ గ్రామంలో నూతనంగా చేపట్టిన సిసి రోడ్డు పనులను గ్రామ సర్పంచ్ చెట్టు క్రింది శ్రీధర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ పరిధిలోని మూడో వార్డులో ఎన్ ఆర్ జి ఎస్ పథకం నిధుల ద్వారా మంజూరైన సిసి రోడ్డు పనులను బుధవారం కార్యకర్తల ఆధ్వర్యంలో కొబ్బరికాయలు కొట్టి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో, ఉప సర్పంచ్ అనిల్ కుమార్, మాజీ సర్పంచ్ రామా గౌడ్, వార్డ్ మెంబర్ దుర్గయ్య, నాయకులు, పట్లోళ్ల నాగరాజు, జగన్ రెడ్డి,కొనింటి రాజేందర్, తదితరులు పాల్గొన్నారు

# హైదరాబాద్ శివార్లలో జవహర్ నగర్ లో వెలుగుచూసిన వైనం సభ్యసమాజం తలదించుకునే ఘాతుకం

**ఏడాది తర్వాత వీడిన అంజు మిస్సింగ్ కేసు మిస్టరీ**
**కన్నతల్లిని చంపిన కూతురు!**



**జవహర్ నగర్ సామాజిక తెలంగాణ.**
ప్రియుడి కోసం కన్నప్రేమను కాటికి పంపిన వైనం.. ఇంట్లోనే తల్లి శవం పూడ్చివేత! కన్నప్రేమ కరువైంది.. మానవ సంబంధాలు మంటగలిశాయి! కని పెంచిన తల్లి అని కూడా చూడకుండా మమకారం లేకుండా ఓ కూతురు కాలయముడిలా మారింది. ప్రియుడి మోజులో పడి అడ్డుగా ఉందని తల్లిని హతమార్చి, గుట్టుచప్పుడు కాకుండా ఇంట్లోనే పాతిపెట్టింది. ఏడాది పాటు ఎవరికీ అనుమానం రాకుండా గుట్టు చప్పుడు రాకుండా నాటకమాడింది. జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగుచూసిన ఈ షాకింగ్ ఘటన రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపుతూ సంచలనం సృష్టిస్తోంది

# సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన సదస్సు ఏర్పాటు

**సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్న**
**కొండమల్లేపల్లి ఎస్సై అజ్మీరా రమేష్**




**సామాజిక తెలంగాణ కొండమల్లేపల్లి మండలం 25**
కొండమల్లేపల్లి మండల కేంద్రంగా ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరగాళ్లు ఆధునిక పరిజ్ఞానాన్ని స్మార్ట్ ఫోన్ లక్ష్యంగా లింకు లు పంపుతున్నారని వాటిని ఓపెన్ చేస్తే నష్టపోతారని కొండమల్లేపల్లి పట్టణంలో బుధవారం ప్రజలకు అవగాహన సదస్సులు కొండమల్లేపల్లి పట్టణం ఎస్సై అజ్మీర రమేష్ ప్రజలను ఉద్దేశించి పలు సూచనలు చేశారు ముఖ్యంగా పిల్లలను తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని యుక్త వయసులో ఉన్న పిల్లలు స్మార్ట్ఫోన్ వాడేటప్పుడు తగు జాగ్రత్తలు సూచనలు హద్దు మీరితే మందలించాలని సూచించారు ముఖ్యంగా నిత్యం కొండమల్లేపల్లి మండల పరిధిలో ప్రజలకు యువతకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్న కొంతమంది ప్రజలలో మార్పు రావడానికి ఆవేదన వ్యక్తం చేశారు అనర్థాలు జరిగాక బాధపడే కన్నా ముందు జాగ్రత్తగా సక్రమమార్గంలో నడవడం ఉత్తమని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో చిన్నఅడిసేర్లపల్లి సర్పంచి పందుల వెంకటయ్య మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు రాము పాండు పెర్వల వెంకటయ్య శోభన్ వెంకటయ్య సురేష్ తదితరులు

# సంగారెడ్డి పురపాలక సంఘం
# మొత్తం బడ్జెట్ 60.75 కోట్లు

**సంగారెడ్డి పురపాలక సంఘం కార్యాలయం లో ఛైర్పర్సన్ కూన వనిత సంతోష్ అధ్యక్షతన 2026-27 సంవత్సరమునకు అంచనా బడ్జెట్ 2025-26 సవరించిన అంచనా బడ్జెట్ సమావేశం నిర్వహించారు**
**2026-2027 ఆర్థిక సంవత్సరం సంబంధించిన వార్షిక బడ్జెట్ సభ్యులు ఏకగ్రీవంగా అమోదించారు**




**బడ్జెట్ ముఖ్యంశాలు :**
2026-2027 ఆర్థిక సంవత్సరమునకు సంబంధించిన సంగారెడ్డి పురపాలక సంఘం మొత్తం బడ్జెట్ 60.75 కోట్లు

**ఆదాయం వివరాలు :**
రెవెన్యూ ఆదాయం :30. 76 కోట్లు
దీనిలో పన్నులు ద్వారా -17.43కోట్లు
అసైన్డ్ రెవిన్యూ -1.89 కోట్లు
రెంటల్ ఆదాయం -4.24 కోట్లు
శానిటేషన్ విభాగం -92.99 లక్షలు
టౌన్ ప్లానింగ్ విభాగం నుండి ఆదాయం -3.76 కోట్లు
ఇంజనీరింగ్ విభాగం -2.49 కోట్లు
డిపాజిట్ మరియు అడ్వాన్స్ ల ద్వారా -- 35.00 లక్షలు ఆదాయము అంచనా వేయడం జరిగినది.
మూలదన ఆదాయం -- 29.64 కోట్లు
ఆదాయము సమకూరుతుంది అని అంచనా.

**వ్యయం వివరాలు :**
రెవెన్యూ వ్యయం :30.75 కోట్లు
దీనిలో సిబ్బంది వేతనం ల కోసం : 10.92 కోట్లు
సానిటేషన్ నిర్వహణ : 3.00 కోట్లు
ఇంజనీరింగ్ మరియు వాటర్ సప్లై నిర్వహణ కోసం :3.54 కోట్లు
ఇతర అడ్మినిస్ట్రేషన్ వ్యయం :3.48 కోట్లు
పవర్ బిల్స్ : 2.67 కోట్లు
గ్రీన్ బడ్జెట్ : 3.07 కోట్లు
1/3 తీం మిగులు బడ్జెట్ వ్యయం : 1.30 కోట్లు
ప్రజా సౌకర్యాలు కోసం -45 లక్షలు
మూలదన వ్యయం : 29.64 కోట్లు
ప్రారంభ నిల్వ- 23.28 లక్షలు గా మరియు మిగులు - 23.87 లక్షలు గా ప్రతిపాదించడం జరిగింది.
ఇట్టి కార్యక్రమంలో చైర్ పర్సన్ కూన వనిత సంతోష్ వైస్ చైర్మన్ షేక్ షఫీ అహ్మద్ కమీషనర్ శ్రీనివాస్ రెడ్డి గౌరవ కౌన్సిల్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

# ఐజ బాయ్స్ హై స్కూల్ విద్యార్థి రాష్ట్రస్థాయికి ఎంపిక




**సామాజిక తెలంగాణ పత్రిక మార్చ్ 25:**
జోగులాంబగద్వాల్ జిల్లా కేంద్రంలో ఐడిఓసి కార్యాలయం లో జరిగిన ఐక్యరాజ్య సమితి మోడల్ ప్రతిదుల సమావేశంలో జిల్లాలోని మొత్తం 23 మంది పీఎం స్కూల్స్ 46 విద్యార్థులు పాల్గొనగా ఐజ బాయ్స్ హై స్కూల్ విద్యార్థి రవిచంద్ర రాష్ట్రస్థాయి ఐక్యరాజ్యసమితి మోడల్ ప్రజా ప్రతినిధుల సమావేశం కు ఎంపికయ్యారు. మొత్తం జిల్లాలోని 46 మంది విద్యార్థులు పాల్గొన్నారు. రవిచంద్ర కలెక్టర్ చేతుల మీదుగా మెమొంటో సర్టిఫికెట్ అందుకున్నాడు.ఈ కార్యక్రమంలో రవిచంద్ర ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.రాములు ఉపాధ్యాయుడు పాల్వాయి లక్ష్మీనారాయణ , నర్సింలు భాస్కర్, లక్ష్మన్న విద్యార్థికి అభినందనలు తెలిపారు.

# చిరుతల బెడదపై తక్షణ చర్యలు చేపట్టాలి: గ్రామస్తుల విజ్ఞప్తి



**గండీడ్ మార్చ్ 25 (సామాజిక తెలంగాణ)**
మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండల పరిధిలోని మన్సూర్‌పల్లి, రెడ్డిపల్లి గ్రామాల సమీపంలోని బొందేగట్టు ప్రాంతంలో గత వారం రోజులుగా చిరుతలు సంచరిస్తున్నట్లు స్థానికులు తెలియజేస్తున్నప్పటికీ అధికారులు స్పందించకపోవడం ఆందోళన కలిగిస్తోంది. బుధవారం సాయంత్రం సుమారు 6:30 గంటల సమయంలో రెండు మేకలను వేటాడి, ఒక మేకను చంపగా మరో మేకను పట్టుకునే ప్రయత్నంలో రైతులు చెరువు గట్టు వద్ద నుంచి అరవడంతో చిరుతలు అక్కడి నుంచి పారిపోయాయి.ఈ ఘటనతో రెండు గ్రామాల ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. ఎప్పుడైనా ప్రాణాపాయం సంభవించే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అటవీశాఖ అధికారులు తక్షణమే స్పందించి చిరుతలను పట్టుకునేందుకు బోన్లు ఏర్పాటు చేసి, వాటిని అడవి ప్రాంతాలకు తరలించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. ప్రజల ప్రాణ భద్రత దృష్ట్యా వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# అయిజ మున్సిపాలిటీలో చైర్మన్ సీఎం సురేష్ గారి అధ్యక్షాతన బడ్జెట్ సమావేశం

**బడ్జెట్ రూ. 1063.14 కోట్లు ఆమోదం!**




**సామాజిక తెలంగాణ ప్రత్యేకం మార్చి 25:**
జోగులాంబ గద్వాల జిల్లా అడిషనల్ కలెక్టర్ నరసింహారావు సమక్షంలో అయిజ మున్సిపాలిటీ లో 2026-27 బడ్జెట్ సమావేశం విజయవంతం.

**బడ్జెట్ వివరాలు:**
మొత్తం బడ్జెట్: ?1063.14 లక్షలు
పారిశుధ్యం కోసం: ?144.50 లక్షలు
పచ్చదనం (హరితహారం): ?91 లక్షలు
పార్కులు, వైకుంఠధామాల అభివృద్ధి: ?70 లక్షలు
వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి: ?24.99 లక్షలు

అయిజ మున్సిపాలిటీ అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ కౌన్సిల్ ఏకగ్రీవ నిర్ణయం.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్ మాట్లాడుతూ! అయిజ మున్సిపాలిటీ, పట్టణ సర్వతోముఖాభివృద్ధికి పాలకవర్గం అంకితభావంతో పనిచేస్తోందని, ప్రజలకు మెరుగైన వసతులు కల్పించడమే తమ ప్రాధాన్యతని పేర్కొన్నారు. జిల్లా అడిషనల్ కలెక్టర్ నరసింహారావు మాట్లాడుతూ బడ్జెట్ నిధులను సక్రమంగా వినియోగించి పట్టణాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అయిజ మున్సిపాలిటీ కమిషనర్ సైదులు, వైస్ చైర్మన్ మాల నర్సింహులు, వార్డ్ కౌన్సిలర్లు, మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# పోచమ్మకు బోనాల సమర్పించిన హిజ్రాలు



**మందమర్రి మహర్షి 25 (సామాజిక తెలంగాణ):**
స్థానిక హిజ్రాలు బుధవారం రాత్రి పోచమ్మ తల్లికి బోనాలను ఊరేగింపుగా వెళ్లి సమర్పించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏటా పోచమ్మ తల్లి బోనాల సమర్పించడం తల్లికి పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని హిజ్రా శరణ్య తెలిపారు. పోచమ్మ తల్లి దయవల్ల అందరూ బాగుండాలని కోరుకుంటున్నామని వారు పేర్కొన్నారు.మందమరి మార్కెట్లో నృత్యాలతో డప్పు చప్పులతో బోనాలతో వెళ్లి పోచమ్మ తల్లికి బోనాల సమర్పించారు.

సామాజిక తెలంగాణ



# వేల్పుగొండ లో ఘనంగా ప్రారంభమైన శ్రీరామనవమి ఉత్సవాలు





### మొదటి రోజు పలు పూజలు అగ్ని హోమం

**సామాజిక తెలంగాణ ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి ప్రేమ్:-**
మెదక్ జిల్లా ఆందోల్ నియోజకవర్గం టేక్మాల్ మండలం వేల్పుగొండ గ్రామం లోని రామచలం కొండపై వెలసిన దివ్యక్షేత్రం శ్రీ రామాలయ ఆలయం శ్రీ సీతా రాములు వారి 42వ కళ్యాణ మహోరీత్సవ ఉత్సవాలు ఈ నెల 25తేదీ నుండి 27వ తేదీ వరకు ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్ని రుస్తుంపేట శ్రీఆత్మనంద ఆశ్రమ పీఠాధిపతులు రాజయోగి వెంకట స్వామి దివ్య ఆశీస్సులతో ఇట్టి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. రామచలం కొండపై వెలసిన దేవత మూర్తులు గత కొన్ని దశాబ్దాలుగా భక్తులు అలనా పాలన చూస్తు కోరిన కోర్కెలు తీరుస్తూ భక్తుల పాలిట కొంగుబంగారమై వెలుగొలుతు వెలసిన దివ్యక్షేత్రం శ్రీ సీతారాముల క్షేత్రం 25తేదీన చైత్ర శుద్ధ సప్తమి బుధవారం ఉదయం గణపతి పూజ గోపూజ గురు పూజ స్వస్తి వచనము ఆకండ




దీపారాధన అగ్ని ప్రతిష్ఠ హరతి తీర్థ ప్రసాదాలు నిర్వహిస్తారు. 26తేదీన చైత్ర శుద్ధ అష్టమి గురువారం పూజ గోపూజ శ్రీ రామ మూల మంత్రహవనము మన్యు సుక్త్యా యాగము హారతి నిర్వహిస్తారు. 27తేదిన శుక్రవారం ఉదయం బలిప్రధానం, గురుపూజ, గోపూజ, స్వామివారికి అభిషేకం, శ్రీరామ మూల మంత్ర వాహనము, పూర్ణాహుతి, గ్రామంలోని పురవీధుల గుండా బోనాల ఊరేగింపు, మధ్యాహ్నం సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు.




సీతారాముల కళ్యాణ మహోత్సవానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ విచ్చేస్తున్నారని సమాచారం అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. రాత్రి సీతారాముల పల్లకి సేవ ఊరేగింపు ఉంటుంది. ప్రతిరోజు నిత్య అన్నదాన కార్యక్రమం ఉంటుంది. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఎత్తి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా ఆలయ కమిటీ సభ్యులు అన్నారు.

# అనుభవ వైద్యుల సంఘం నూతన కమిటీ ఎన్నిక

### అధ్యక్షులుగా గోనె గోవర్ధన్



**మందమర్రి మార్చి 25: (సామాజిక తెలంగాణ):**
మందమర్రి పట్టణంలోని ఆర్ఎంపి,పిఎంపి అనుభవ వైద్యుల సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.పట్టణంలో బుదవారం నిర్వహించిన సమావేశంలో ఆర్ఎంపీ, పిఎంపి అనుభవ వైద్యుల సంఘం రాష్ట్ర కార్యదర్శి గాదాసు శంకరయ్య ముఖ్య అతిథిగా హాజరై నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గోనె గోవర్ధన్,ప్రధాన కార్యదర్శిగా అడ్డూరి సాంబమూర్తిలు ఎన్నిక య్యారు.ఈ సందర్భంగా అధ్యక్షులు గోనె గోవర్ధన్ మాట్లాడుతూ తనను అధ్యక్షునిగా ఎన్నుకున్న ఆర్ఎంపి పిఎంపి సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.రానున్న రోజుల్లో సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో అనుభవ వైద్యులు కట్ల శ్రీనివాస్,చింతల పోశం, మంద తిరు మల్ రెడ్డి, గాజుల శంకర్,ఏ లక్ష్మణ్, జి సత్యం,శ్రీనివాస్.రాజు దాము,గోనే శ్రీనివాస్. విజయ్ శర్మ ,మతిన్ ఖాన్, తదితరులు,పాల్గొన్నారు.

# మున్సిపల్ బడ్జెట్ రూ. 5.99 కోట్లు

### ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిన పాలకవర్గం



**సామాజిక తెలంగాణ ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి ప్రేమ్ :-**
జోగిపేట(అందోల్): ఆందోలు నియోజవర్గం అందోల్ జోగిపేట మున్సిపాలిటీ 2026-27 ఆర్థిక సంవత్సరానికి గానూ రూ.5.99 కోట్ల బడ్జెట్ ఆమోదం పొం దినట్లు మున్సిపల్ కమిషనర్ రవీందర్ తెలిపారు. మంగళవారం మున్సిపల్ చైర్మన్ ఎస్. కృష్ణారెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో వివిధ వనరుల ద్వారా మున్సిపాలిటీకి సంబంధించి రూ.5,99 కోట్ల ఆదాయం వస్తుం దగా రూ.5,75 కోట్ల ఖర్చు ఉన్నట్లు తెలిపారు. పట్ట ణాభివృద్ధికి తగిన ప్రాధాన్యత ఇస్తూ రూపొందిం చిన ఈ బడ్జెట్ ప్రతిపాదనలకు సభ్యులు ఏకగ్రీవం గా ఆమోదం తెలిపారు. మున్సిపాలిటీకి ఆదా యాన్ని పెంచాల్సిన అవసరం ఉందని చైర్మన్ సూచించారు. తైబజార్ టెండర్ల నిర్వహణపై కూడా చర్చించారు. బతుకమ్మ, దసరా ఉత్సవాల ఖర్చు లను వృథాగా పెట్టకుండా ప్రణాళిక ప్రకారం ఖర్చు చేయాలని చర్చించారు. పలువురు సభ్యులు సమ స్యలను సభ దృష్టికి తేగా.. రెండు రోజుల తర్వాత జరిగే జనరల్ బాడీ మీటింగ్ లో మాట్లాడాలని చైర్మన్ సూచించారు. సమావేశంలో వైస్ ఛైర్మన్ చిట్టి బాబు, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

# కొండమల్లేపల్లి సంత వేలం పాట రికార్డు స్థాయిలో 38001000

### దక్కించుకున్న వరకాల భాస్కర్ రెడ్డి కల్వకుర్తి వాసి

**సామాజిక తెలంగాణ కొండమల్లపల్లి మండలం మార్చి 25**
కొండమల్లేపల్లి పట్టణంలో ఆదివారం జరిగే పశు వుల సంత కోసం బహిరంగ వేలం పాట ప్రకటన గ్రామపంచాయతీ పాలకవర్గం బహిరంగ వేలం కోసం బహిరంగ ప్రకటన చేయగా సంత వేలంపాట కోసం 27 మంది కాంట్రాక్టర్లు 10 లక్షల రూపాయలు డీడీలు రూపంలో మరియు 500000 రూపాయలు వ్యక్తిగత ఆస్తుల హామీ పత్రాలతో గ్రామపంచాయతీకి అందించగా ఇద్దరు కాంట్రాక్టర్లు మాత్రం 500000. సరియైన హామీ పత్రాలు లేనందున మిగతా 22 మంది గుత్తేదారులు గ్రామపంచాయతీ వేదికగా నిర్వహిస్తున్న పశువుల సంత బహిరంగ వేళలో పాల్గొన్నారు పోటాపోటీగా సాగిన పశువుల సంత



వేలం పాట గ్రామపంచాయతీ నిర్ణయించిన పాట మొదలు ఒక కోటి 66 లక్షల 60 వేల నలభై మూడు రూపాయల నుండి మొదలై మూడు కోట్ల 80 లక్షల ఒక వెయ్యి రూపాయలకు కల్వకుర్తికి చెందిన వరకాల భాస్కర్ రెడ్డి సంత వేలంపాట దక్కించుకున్నారు గత సంవత్సరము కోటి 22 లక్షలు ఉన్న సంత వేలం ఈ సంవత్సరం రికార్డు స్థాయిలో కొండమల్లేపల్లి పశువుల సంత వేలం పాట జరగడం ఆసక్తికర విషయం ఇక రెండో స్థానంలో మూడు కోట్ల 80 లక్షల వరకు పోటా పోటీగా రెండవ స్థానంలో సంత వేలంపాట పాడిన వ్యక్తి కాషారాజ్ పల్లి తిరుపతయ్య ను గ్రామపంచాయతీ వార్డు సభ్యులు సాల్వతో సన్మానించారు ఇక మొదటి స్థానంలో సంత వేలంపాట ను దక్కించుకున్న వరకాల భాస్కర్ రెడ్డిని కొండమల్లేపల్లి గ్రామ సర్పంచ్ పసునూరు యుగంధర్ రెడ్డి ఉప సర్పంచ్ పద్మా వెంకటయ్య వార్డు సభ్యులు బూడిద మంజుల మల్లేష్ యాదవ్ బొడిగా శంకర్ గౌడ్ ఎలిమినేటి సాయి ఊరే నరేష్ నజీరా మౌలానా గంట మల్లేష్ యాదవ్ వస్కుల బక్కలయ్య బత్తుల మమత విజయ్ పర్వతం కొండల్ అందుగుల పూజా వెంకటయ్య పంచాయతీ కార్యదర్శి డాకు నాయక్ సాల్వతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు

# సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన సదస్సు ఏర్పాటు

### సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్న కొండమల్లేపల్లి ఎస్సై అజ్మీరా రమేష్

**సామాజిక తెలంగాణ కొండమల్లేపల్లి మండలం 25**
కొండమల్లేపల్లి మండల కేంద్రంగా ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరగాళ్లు ఆధునిక పరిజ్ఞానాన్ని స్మార్ట్ ఫోన్ లక్ష్యంగా లింకు లు పంపుతున్నారని వాటిని ఓపెన్ చేస్తే నష్టపోతారని కొండమల్లేపల్లి పట్టణంలో బుధవారం ప్రజలకు అవగాహన సదస్సులు కొండమల్లేపల్లి పట్టణం ఎస్సై అజ్మీర రమేష్ ప్రజలను ఉద్దేశించి పలు సూచనలు చేశారు ముఖ్యంగా పిల్లలను తల్లిదండ్రులు




ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని యుక్త వయసులో ఉన్న పిల్లలు స్మార్ట్ఫోన్ వాడేటప్పుడు తగు జాగ్రత్తలు సూచనలు హద్దు మీరితే మందలించాలని సూచించారు ముఖ్యంగా నిత్యం కొండమల్లేపల్లి మండల పరిధిలో ప్రజలకు యువతకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్న కొంతమంది ప్రజలలో మార్పు రావడానికి ఆవేదన వ్యక్తం చేశారు అనర్థాలు జరిగాక బాధపడే కన్నా ముందు జాగ్రత్తగా సక్రమమార్గంలో నడవడం ఉత్తమని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో చిన్నఅడిసేర్లపల్లి సర్పంచి పందుల వెంకటయ్య మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు రాము పాండు పెర్వల వెంకటయ్య శోభన్ వెంకటయ్య సురేష్ తదితరులు

# వివాహా వేడుకల్లో పాల్గొన్న ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మన్ వై.నరోత్తం



**జహీరాబాద్ సామాజిక తెలంగాణ ప్రతినిధి మార్చ్ 25**
బుధవారంరోజు జహీరాబాద్ పట్టణంలోని యస్.వి.కన్వెన్షన్ లో జరిగిన జహీరాబాద్ మండలం (కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు) దిద్గి గ్రామం పట్లోళ్ల నర్సింహారెడ్డి కుమార్తె వివాహా వేడుకల్లో ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మన్ వై.నరోత్తం పాల్గొని నూతన వదు వరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ వివాహా వేడుకల్లో హైదర్ పటేల్,యస్.గోపాల్,అక్షయ్ జడే,నాగిరెడ్డి,చెంగల్ జైపాల్, పాత్రికేయులు సిద్దన్న పాటిల్, సయ్యద్ మహబూబ్, సత్య నారాయణరెడ్డి,పవన్ రాథోడ్, మేఘనాథ్,తదితరులు పాల్గొన్నారు.

# సేవ్ ఎర్త్ ఫౌండేషన్ కృషి తో పెరిగిన పచ్చదనం

### పర్యావరణ పరిరక్షణలో సంస్థ కృషి అభినందనీయం

**హైదరాబాద్, మార్చి25, సామాజిక తెలంగాణ:-** కోటి మొక్కలతో తెలంగాణ తల్లికి మణిహారం ఇదే మంచి తరుణం అంటూ మొక్కలు నాటడం వాటిని సంరక్షించడం కోసం సేవ్ ఎర్త్ ఫౌండేషన్ చేస్తున్న కృషి లో భాగంగా 2022 లో తెలంగాణకు హరితహారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని సేవ్ ఎర్త్ ఫౌండేషన్, అర్బన్ బయోడైవర్సిటీ, జిహెచ్ఎంసి సౌజన్యంతో నిర్వహించడం జరిగింది. సేవ్ ఎర్త్ ఫౌండేషన్ కాలనీ సంఘాల సమన్వయంతో పచ్చదనం పెంచే కృషి ఎంతో అభినందనీయంగా ఉంది. నాడు వారు నాటిన మొక్కలు నాలుగు సంవత్సరాలలో పచ్చదనం పెరిగి కొంతమంది వాహనాలకు, మూగజీవులకు, మనుషులకు నీడను స్వచ్ఛమైన గాలిని ప్రసాదిస్తున్నాయి. ఈ సందర్భంగా సేవ్ ఎర్త్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ టి సురేందర్ మాట్లాడుతూ ఎండలు మండుతున్నాయి వాహనాల పెరుగుదల కారణంగా వాతావరణ కాలుష్యం




కూడా పెరుగుతుంది తెలంగాణ కు హరిత హారం కార్యక్రమం ద్వారా ఎల్బీనగర్ జోన్ పరిధిలోని పలు కాలనీలలో మొక్కలు నాటడం జరిగింది వాటి సంరక్షణకు కాలనీ సంఘాలను చైతన్యం చేస్తూ కొంతమేరకు సఫలీకృతం అయ్యామన్నారు. ఈ మండుటెండల్లో ఈరోజు అలా వెళ్లి చూడగా ఎంతో ఆహ్లాదకరంగా అనిపించింది అన్నారు. దాతునగర్ గోశాల దగ్గర స్వయంగా తను తన కుటుంబ సభ్యులతో కలిసి నాటిన మొక్కలు నేడు ఎంతో పచ్చదనాన్ని నూతన వసంతాన్ని కలిగి ఉండటంతో కలిగిన ఆనందాన్ని మాటల్లో చెప్పలేక పోతున్నామన్నారు. అదేవిధంగా ఈ కృషి ఫలితం తమకెంతో స్ఫూర్తినిస్తుంది అన్నారు. తమ శ్రమను ఎవరు గుర్తించిన గుర్తించకపోయినా భూమాత ఆశీర్వచనం తప్పక లభించగలదన్నారు. సమాజానికి వాతావరణానికి మేలు చేసే ఇలాంటి కార్యక్రమాలు తమ సంస్థ ఆధ్వర్యంలో నిరంతరం కొనసాగిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తమకు సహకరించిన ప్రతి ఒక్కరికి తమ సంస్థ వాలంటీర్లకు హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేశారు. వీరితోపాటు సంస్థ ప్రతినిధులు నీలం సురేష్ టి రామచంద్ర వర్ధన్ ఉన్నారు.

## తెలంగాణ గురుకుల 2026 ఫలితాల్లో బాలాజీనగర్ విద్యార్థుల ప్రభంజనం




**సామాజిక తెలంగాణ పీఏ పల్లి మండల ప్రతినిధి మార్చి 25**
పెద్ద ఆడిశచర్ల పల్లి మండలం బాలాజీ నగర్ గ్రామపంచాయతీలో నిన్న ప్రకటించిన తెలంగాణ గురుకుల ప్రవేశ పరీక్ష 2026ఫలితాల్లోపిఏ.పల్లి మండల పరిధిలో ఎంపిపిఎస్ బాలాజీనగర్ పాఠశాలకు చెందిన 4వ తరగతి విద్యార్థులు 11 మంది సీట్లు సాధించగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయబృందం వారిని అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు విద్యార్థుల తల్లిదండ్రులు ఏఏపిసి చైర్మన్ గ్రామపెద్దలు కూడా ఈ కృషిని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేతావత్ మూనా,ఉపాధ్యాయులు సతీష్, జైశంకర్,రవికుమార్, యుగంధర్,జనార్ధన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## రాజీ మార్గమే రాజా మార్గం

### కొట్టుకుంటే ఒక్కరే గెలుస్తారు, రాజీ పడితే ఇద్దరూ గెలిచినట్లేశాలిగౌరారం ఎస్ ఐ డి. సైదులు



**శాలిగౌరారం, మార్చి 25, (సామాజిక తెలంగాణ):-** కొట్టుకుంటే ఒక్కరే గెలుస్తారని, రాజీ పడితే ఇద్దరూ గెలిచినట్లేనని... కాబట్టి రాజీ మార్గమే రాజమార్గమని,లోక్ అదాలత్ ద్వారా సమన్యాయం సత్వర పరిష్కారం జరుగుతుందని శాలిగౌరారం ఎస్ ఐ డి సైదులు అన్నారు.బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్ ఐ ఒక ప్రకటనలో పేర్కొంటూ ఈనెల 28న నల్గొండ జిల్లా లోని అన్ని కోర్టుల నందు నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ ను కక్షి దారులు సద్విని చేసుకోవాలని కోరారు.రాజీ పడదగిన కేసులో క్రిమినల్ సివిల్ తగాదా కేసులు,ఆస్తి విభజన కేసులు,కుటుంబ పరమైన నిర్వహణ కేసులు,వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంక్ రికవరీ చెక్ బౌన్స్ కేసులో కక్షి దారులు రాజీ పడాలని సూచించారు.చిన్నచిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని డబ్బులను వృధా చేసుకోవద్దని జ్యుడీషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## పశువుల్లకు గాలికుంటు నివారణ టీకాలు తప్పనిసరి

### ఖీవీణజూ ( ఫుట్ అండ్ మౌత్ డిసీజ్ కంట్రోల్ ప్రోగ్రాం) మానిటరింగ్ అధికారి డాక్టర్ రజిని
### జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి




**గోపాల్ పేట్ సామాజిక తెలంగాణ మార్చి (25):**
మండల పరిధిలోని చాకల్ పల్లి గ్రామంలో పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గాలికుంటు వ్యాధి నివారణ శిబిరాన్ని బుధవారం ఖీవీణజూ ( ఫుట్ అండ్ మౌత్ డిసీజ్ కంట్రోల్ ప్రోగ్రాం) మానిటరింగ్ అధికారి డాక్టర్ రజిని వనపర్తి జిల్లా పశువైద్య ఉపశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కే వెంకటేశ్వర్ రెడ్డి తనిఖీ చేశారు. రైతులు తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను తప్పనిసరిగా వేయించుకోవాలని పాడి రైతులకు సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గాలికుంటు వ్యాధి సోకిన పశువులలో పాల ఉత్పత్తి గణనీయంగా తగ్గుతుందన్నారు. రైతులు ఈ వ్యాధిని మొదటి దశలోనే గుర్తించి పశు వైద్య అధికారుల సలహాలు తీసుకుంటే పశువులను రక్షించుకోవచ్చునని అన్నారు. పశువులున్న ప్రతి రైతు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చాకల్ పల్లి గ్రామంలో105 తెల్ల, 35 నల్లని పశువులకు టీకాలు వేయడం జరిగిందని మండల పశు వైద్యాధికారి డాక్టర్ ఆంజనేయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శేషి రెడ్డి, లైవ్ స్టాక్ అసిస్టెంట్ ఎన్ శ్రీనివాసులు, మండల పశువైద్య సిబ్బంది గ్రామ పాడి రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఎండీ కాలనీలో నీటి సరఫరా సంక్షోభం

### -ప్రజలు తీవ్ర ఇబ్బందులు

**(కరీంనగర్ జిల్లా బ్యూరో/సామాజిక తెలంగాణ పత్రిక)మార్చి-25**
కరీంనగర్ ఎల్ ఎండీ కాలనీ 8వ డివిజన్ జీవితానికి అత్యవసరమైన నీటి సరఫరా లోపంతో ఇక్కడి ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలనీలో నీరు సరైన విధంగా అందకపోవడం వల్ల నివాసితుల రోజువారీ జీవనం సంక్షోభంలో పడింది.ప్రజలకు నీటిని విడుదల చేసే బాధ్యత కలిగిన వ్యక్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడని స్థానికులు ఆరోపిస్తున్నారు.ట్యాపులను తెరిచినప్పుడు కూడా కేవలం ఐదు నిమిషాలపాటు మాత్రమే నీరు



వస్తోందని,ఆ సమయం కుటుంబ అవసరాలకు సరిపోవడం లేదని వారు వాపోతున్నారు. అంతేకాకుండా,నాలుగు నుండి ఐదు రోజుల పాటు నీటి సరఫరా పూర్తిగా నిలిచిపోతున్నదని ప్రజలు చెబుతున్నారు.ఈ కారణంగా వారు తీవ్రమైన నీటి కొరతను ఎదుర్కొంటూ,తమ అవసరాలను తీర్చుకోవడానికి చాలా కష్టపడుతున్నారు.
ప్రత్యేకంగా,ప్రభుత్వం ప్రవేశపెట్టిన మిషన్ భగీరథ పథకం కింద కూడా నీరు అందకపోవడం ప్రజలను మరింత నిరాశకు గురిచేస్తోంది.ఈ పథకం ద్వారా తాగునీరు నిరంతరం అందుతుందని ఆశించిన ప్రజలు ఇప్పుడు నిరాశతో ఉన్నారు.ఈ పరిస్థితిపై వెంటనే స్పందించి,సరైన మరియు నిరంతర నీటి సరఫరా కల్పించాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు.సమస్యకు త్వరితగతిన పరిష్కారం లభించకపోతే,కాలనీ ప్రజల ఇబ్బందులు మరింత తీవ్రమయ్యే అవకాశం ఉంది.

## డిసిసి ప్రధాన కార్యదర్శి పత్తే హమాద్ కు శుభాకాంక్షలు తెలియజేసిన కోరిపల్లి శ్రీను

### టిఎం హెచ్ డి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్



**ఖమ్మం (ప్రతినిధి జెనరేష్) మార్చి 26 (సామాజిక తెలంగాణ న్యూస్):**
ఖమ్మం జిల్లా ఇల్లందు నియోజకవర్గ కామేపల్లి మండలం పాత లింగాల గ్రామానికి చెందిన నూతనంగా జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పత్తే హమాద్ ను బుధవారం తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు దళితరత్న డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ వారి నివాసం లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి శాలవాతో ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా కొరిపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ఇల్లందు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకుడుగా ప్రజా సమస్యలపై నిరంతరం పరిష్కార దిశగా కృషి చేస్తున్నారని తెలిపారు పత్తె హమాద్ పార్టీ గుర్తించి కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు కు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ కి ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్యకి కృతజ్ఞతలు తెలియజేశారు

## దువ్వ ప్రవీణ్ దంపతులకు ఆర్థిక సహాయం అందజేసిన డాక్టర్ నక్క అఖిలేష్ యాదవ్ ఫౌండేషన్



**దేవరకొండ/ సామాజిక తెలంగాణ/ మార్చి 25,**
దేవరకొండ పట్టణం జంగాల కాలనికీ చెందిన దువ్వ ప్రవీణ్ దంపతుల కుమార్తె భావనకు గత 15 రోజుల క్రితం హాస్పిటల్లో అపెండెక్స్ ఆపరేషన్ చేయడం జరిగింది. తల్లిదండ్రులు పేదవాళ్లు కావడంతో చిన్నారికి ఆపరేషన్ కి ఖర్చుకు సంబంధించిన ఖర్చు ఎక్కువ అవడంతో ఇబ్బందులు ఉన్న దువ్వ ప్రవీణ్ కుమార్ కు డాక్టర్ నక్క అఖిలేష్ యాదవ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.5000 లు చెక్కును తల్లిదండ్రులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నక్క వెంకటేశ్వర్లు కోశాధికారి నక్క అన్వేష్ పాల్గొన్నారు.

## శ్రీవార్ల శాంతి కల్యాణ వేడుకల్లో పాల్గొన్న బి ఆర్ యెస్ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు .

**వివేకానంద నగర్ సామాజిక తెలంగాణ.**
శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ కాలనీ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహించిన శ్రీవార్ల శాంతి కల్యాణ మహోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథులుగా పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన బి ఆర్ ఎస్ శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు

# కూకట్‌పల్లి వివేకానంద నగర్ కాలనీ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో

## ఘనంగా శ్రీవారి 35వ వార్షిక బ్రహ్మోత్సవాలు.



**కూకట్ పల్లి సామాజిక తెలంగాణ.**
భక్తి శ్రద్ధల నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా కోసూరి రామకృష్ణమాచార్యుల వారిచే స్వామివారి శాంతి కళ్యాణ మహోత్సవం ఎంతో వైభవోపేతంగా, వైదిక మంత్రోచ్ఛరణల మధ్య ఘనంగా జరిగింది. ఈ పవిత్ర కళ్యాణోత్సవంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు (వివేకానంద నగర్ కాలనీ అధ్యక్షులు) వడ్డేపల్లి రాజేశ్వరరావు -- యామిని దంపతులు పాల్గొని, దివ్య కార్యాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించుట ద్వారా స్వామివారి కృపాకటాక్షాలకు పాత్రులైనారు. స్వామివారి కళ్యాణం అనంతరం నిర్వహించిన అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొని, స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "ప్రతి ఏడాది భక్తుల అచంచల విశ్వాసంతో, సేవాభావంతో నిర్వహించే ఈ బ్రహ్మోత్సవాలు మన సమాజానికి ఆధ్యాత్మిక శాంతి, ఐక్యత మరియు సత్సంకల్పాలను పంచుతున్నాయి. ఆలయ కమిటీ శ్రద్ధ, సేవాదారుల నిబద్ధత, భక్తుల అనురాగం స్వామివారి ఆశీర్వాదంతో ప్రతి ఇంటిలో సంతోషం, ఆరోగ్యం, అభ్యుదయం నెలకొనాలి" అని ఆకాంక్షించారు. అలాగే, కార్యక్రమాన్ని విజయం వైపు నడిపిన ఆలయ కమిటీ సభ్యులు మరియు సేవాదారులను అభినందిస్తూ, "ఇలాంటి పవిత్ర బ్రహ్మోత్సవాలు మరింత వైభవంగా, తరతరాలకు చిరస్మరణీయంగా ప్రతి సంవత్సరం నిర్వహించబడాలని మనసారా కోరుకుంటున్నామని ఈ సందర్భంగా ఇంత ఘనంగా నిర్వహణ బాధ్యతలు నిర్మావహిశీచిన ప్రతి ఒక్కరినీ పేరు పేరునా అభినందించారు.

# నియోజకవర్గాల పునర్విభజన పై పొలిటికల్ లీడర్లలో ఆశలు

**మెదక్ రాజకీయాల్లో డీలిమిటేషన్ జోష్!**
**ఉమ్మడి జిల్లాలో కొత్తగా 5 నుంచి 6 అసెంబ్లీ స్థానాలు?**
**పటాన్చెరు, గజ్వేల్, అల్లాదుర్గం పరిధిలో మార్పులపై నేతల లెక్కలు.**

**సామాజిక తెలంగాణ ప్రతినిధి ప్రేమ్ : -**
ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే నియోజకవర్గాల పునర్విభజన బిల్లు ప్రవేశపెట్టనున్నట్లు వస్తున్న వార్తలు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. ఎప్పటి నుంచే ఎదురు చూస్తున్న డీలిమిటేషన్ తో అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గాల స్థానాలు పెరగనున్నాయని రాజకీయ పార్టీల లీడర్లు మురిసిపోతున్నారు. కొన్ని ఏళ్లుగా అవకాశాలు రాక ఎదురుచూస్తున్న పార్టీల నాయకులు ఇప్పుడు పక్కా అవకాశం తమకేనని లెక్కలు వేసుకుంటున్నారు. కాగా ఉమ్మడి మెదక్ జిల్లాలో ప్రస్తుతం 11 అసెంబ్లీ నియోజకవర్గాలు, 2 పార్లమెంట్ స్థానాలు ఉన్న విషయం తెలిసిందే. పునర్విభజన జరిగితే మరో ఐదు నుంచి ఆరు అసెంబ్లీ స్థానాలు, ఒకటి ఎంపీ స్థానం పెరగనున్నదని రాజకీయ పార్టీల నేతలు అంచనా వేసుకుంటున్నారు. అధికారికంగా లెక్కల తర్వాత ఏ మేరకు పెరగనున్నాయనేది స్పష్టత రానున్నప్పటికీ రాజకీయ పార్టీల్లో మాత్రం కొత్త ఉత్సాహం కనిపిస్తున్నది.

ఉమ్మడి మెదక్లో 11 అసెంబ్లీ, 2 ఎంపీ స్థానాలు ప్రస్తుతం ఉమ్మడి మెదక్ జిల్లాలో 11 అసెంబ్లీ, 2 ఎంపీ స్థానాలున్న విషయం తెలిసిందే. సంగారెడ్డి జిల్లాలో పటాన్చెరు, సంగారెడ్డి, జహీరాబాద్,




అందోలు, నారాయణఖేడ్, మెదక్ జిల్లాలో మెదక్, నర్సాపూర్, అల్లాదుర్గం,సిద్దిపేట జిల్లాలో సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాక, హుస్నాబాద్ అసెంబ్లీ నియోజకవర్గాలు మెదక్, సిద్దిపేట పార్లమెంట్ నియోజకవర్గాలున్నాయి. అయితే 2 లక్షల ఓటర్లకు ఓ అసెంబ్లీ స్థానాన్ని పెంచవచ్చునని కొందరు అంటుండగా పూర్తిగా జిల్లా, పార్లమెంట్ స్వరూపం ప్రకారం నియోజకవర్గాలు పెంపు ఉంటుందని అంటున్నారు. ఏ విధంగా ఏ ప్రాతిపదికన డీలిమిటేషన్ జరగనున్నదో చూడాలి.

**మరో 5 నుంచి 6 స్థానాలు..**
డీలిమిటేషన్ తో ఉమ్మడి మెదక్ జిల్లాలో 5 నుంచి 6 అసెంబ్లీ స్థానాలు కొత్తగా ఏర్పడనున్నట్లు రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో ప్రస్తుతం 11 అసెంబ్లీ స్థానాలుండగా దానికి మరో 6 స్థానాలకు అదనంగా చేరే అవకాశాలు ఉన్నాయి. సంగారెడ్డి జిల్లాలోని పటాన్ చెరు అసెంబ్లీ నియోజకవర్గంలోనే 3 అసెంబ్లీ స్థానాలు పెరగనున్నట్లు తెలుస్తోంది. జీహెచ్ఎంసీ పరిధిలోని శేరిలింగంపల్లి పటాన్ చెరు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఐదు నుంచి ఆరు అసెంబ్లీ స్థానాలు కొత్తగా పెరగవచ్చునంటున్నారు. ఈ లెక్కన పటాన్చెరు పరిధిలో పటాన్ చెరు, అమీన్ పూర్, తెల్లాపూర్ పేర్లతో లేదా ఇతర పేర్లతోనైనా నియోజకవర్గాలు ఏర్పడవచ్చారు. అలాగే మెదక్ జిల్లాలోని గజ్వేల్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో తూప్రాన్, మెదక్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో రామాయంపేటల్లో ఏదైనా ఒక అసెంబ్లీ స్థానం ఏర్పడనున్నది. అందోల్ నియోజకవర్గం నుంచి అల్లాదుర్గం పేరుతో మరో స్థానం ఏర్పడవచ్చు. ఇక పోతే సిద్దిపేట జిల్లాలో కొమురవెల్లి మరో అసెంబ్లీ నియోజకవర్గం అయ్యే అవకాశం ఉంటుందని అంచనాలు వేస్తున్నారు.
రాజకీయ పార్టీల్లో కొత్త ఉత్సాహం డీలిమిటేషన్ తో కొత్త అసెంబ్లీ నియోజకవర్గాలు ఏర్పడనున్నాయని, ఈ పార్లమెంటు సమావేశాల్లో బిల్లు ప్రవేశపెట్టునున్నట్లు వచ్చిన వార్తలతో రాజకీయ వర్గాల్లో కొత్త ఉత్సాహం కనిపిస్తున్నది. ఇంత వరకు తమకు అవకాశం రాలేదని ఎదురు చూస్తున్నవారు నియోజకవర్గాల పెంపుతో మురిపిసోతున్నారు. ఇందులో భాగంగానే ఎవరి లెక్కలు వారు వేసుకుంటున్నారు. పటాన్ చెరు వంటి ప్రాంతంలో రాజకీయ పార్టీల నాయకుల్లో కొత్త జోష్ కనిపిస్తున్నది. ఇదిలా ఉండగా నియోజకవర్గాల పెంపుతో ఏ పార్టీకి లాభం చేకూరనున్నదాని అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీ పార్టీల్లో ఆసక్తికం చర్చ కూడా సాగుతున్నది. డీలిమిటేషన్ ప్రక్రియ ఎలా ముందుకు సాగనున్నది.? లీడర్ల ఆశలు ఏ మేరకు ఫలించనున్నాయో చూడాల్సి ఉంది.

# .నల్గొండ సి ఎస్ ని చూసి బంబేలు ఎత్తుతున్న కస్టమర్లు .




**నల్గొండ బ్యూరోమార్చ్ 25/సామాజిక తెలంగాణ/**
సింగిల్ ఫేస్ మీటర్ త్రీఫేస్ మీటర్ వాణిజ్య అవసరాలకు ఇచ్చినందుకు ఒక రేటు
ఈ సిరీస్ లు వై సిరీస్ లుసోలార్ మీటర్లు కుఒక రేటు ఇచ్చినందుకు ఒక రేటు సిఎసిలో ఏ ఈ తో పాటు ఆరుగురు సిబ్బంది
ఉంటారు ఆ ఆరుగురు తో లావాదేవీలు చేస్తున్న సిఎస్సి ఏఈ ఒకవేళ ఒక ఇంటి న్యూ కనెక్షన్ మీటర్ కు ఎంత రేట్ అయితే ఆ ఆ కార్యాలయం ఏఈ గారికి అదే రేటు దండికుంటున్నారు ఒకవేళ కంజుమారు ఇదేమి రేటు సార్ అని అడిగితే మీకు ఆ పేపర్ లేదు ఈ పేపర్ లేదు అని సాకుతో రిజెక్ట్ చేస్తున్నాడు మీకు మల్ల ఒక సిక్స్ మంత్స్ దాకా టైం పడుతుందని మీటర్ రాదని ఆ ఆఫీస్ ఎంప్లాయిలతో బెదిరిస్తున్నారులేనిచో మా పైన అధికారులు ఎవరూ లేరు ఎవరికైనా చెప్పుకోండి అంటున్నారు అంట
సి ఏ సి కి వచ్చిన కస్టమర్లు. వాపోతున్నారు ఇనోట్ గతంలో డివిజన్ ఆఫీసులో ఆ ఏఈ గారి పై పలుమార్లు ఆరోపణ వచ్చిన పట్టించుకోని అధికారులు

# హాస్టల్ ను తనిఖీ చేసిన భువనగిరి జిల్లా డిఎంహెచ్ఓ



**భువనగిరి /సామాజిక తెలంగాణ న్యూస్/ మార్చి 25**
భువనగిరి మండలం పట్టణ శివారులో ఉన్న తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాల ను ఆకస్మికంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం . మనోహర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన వంటగదిని ,స్టోర్ రూమ్ ను బోధనశాలను మరియు విద్యార్థులను అడిగి వివరాలన్నీ తెలుసుకున్నారు పిల్లలతో కలిసి భోజనం చేశారు ఆయన మాట్లాడుతూ హాస్టల్లో ఉన్న విద్యార్థులకు పౌష్టికాహారము తోపాటు వ్యక్తిగత పరిశుభ్రత ఎంతో అవసరమని మరియు వారికి ఆరోగ్య విద్యా బోధన చేశారు పిల్లలు మానసిక ఒత్తిడి పరీక్షల పై భయం పడకుండా టెలి మానస్ సర్వీసులను సద్వినియోగం చేసుకోవాలని సిబ్బంది ని కోరారు తదనంతరము సిబ్బందితో మాట్లాడారు .పిల్లలను జాగ్రత్తగా అన్ని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని తమ వైద్య సిబ్బందికి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ యాకయ్య ,వార్డెన్ మాజాయిద్దీన్, పల్లె దవాఖాన వైద్యుడు డాక్టర్ మురళీమోహన్ ,సురేష్ కుమార్ పాల్గొన్నారు.

# గిరిజన సంఘాల అసెంబ్లీ ముట్టడి పిలుపు

**కొండమల్లేపల్లి పోలీసులు ముందస్తు గా అరెస్టు చేసిన గిరిజన సంక్షేమ నాయకుడు మోహన్ పవర్**



**సామాజిక తెలంగాణ కొండమల్లపల్లి ప్రతినిధి మార్చి 25**
గిరిజన సంఘాలు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి పిలుపునిచ్చిన నేపథ్యంలో, ఈరోజు తెల్లవారుజామున కొండ మల్లేపల్లి పోలీసులు ముందస్తుగా నన్ను అక్రమంగా అరెస్ట్ చేయడం తీవ్రంగా ఖండించదగ్గ చర్య అని గిరిజన సంక్షేమ సంఘం నాయకుడు మోహన్ పవర్ తెలిపారు. ప్రజాస్వామ్య దేశంలో శాంతియుతంగా తమ హక్కుల కోసం పోరాడే ప్రజలను అడ్డుకోవడం, అరెస్టులు చేయడం అనేది ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని ఆయన విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అరెస్టులు చేసి ఉద్యమాలను అణగదొక్కాలనే ప్రయత్నం ఎప్పటికీ ఫలించదని స్పష్టం చేశారు. గిరిజనుల హక్కులు సాధించే వరకు తమ పోరాటం కొనసాగుతుందని, ఎన్ని అడ్డంకులు వచ్చినా వెనక్కి తగ్గేది లేదని హెచ్చరించారు. అలాగే బంజారా సమాజానికి ఆధ్యాత్మిక మార్గదర్శకుడైన సేవాలాల్ మహారాజ్ గారి విగ్రహాన్ని హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ ప్రాంతంలో తక్షణమే ఏర్పాటు చేయాలని ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇది బంజారా సమాజానికి గౌరవప్రదమైన అంశమని, వారి భావోద్వేగాలకు సంబంధించినదని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి గిరిజనుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, లేకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృ

# ఆర్ఎంపీల పట్టణ అధ్యక్షునిగా గోవర్ధన్



**మందమర్రి మార్చి 25 (సామాజిక తెలంగాణ):**
మందమర్రి పట్టణ ఆర్.ఎం.పి ఎంపీల సంఘం అధ్యక్షునిగా శ్రీపతినగర్ కు చెందిన గోనే గోవర్ధన్ ఎన్నికయ్యారు. బుధవారం జరిగిన సమావేశంలో వారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణ అధ్యక్షునిగా గోవర్ధన్, ప్రధాన కార్యదర్శిగా ఎ, సాంబమూర్తి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వారిని చెన్నూరు మాజీ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. పట్టణ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు వారికి సూచించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షునిగా ఎన్నికైన గోనె గోవర్ధన్ మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలదిస్తామని, ప్రజా సేవే లక్ష్యంగా ముందుకు సాగుతామని పేర్కొన్నారు. ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సభ్యులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నానని పేర్కొన్నారు.

# కొండమల్లేపల్లి పశువుల సంత దక్కించుకున్న వర్కాల భాస్కర్ రెడ్డి



**దేవరకొండ/ సామాజిక తెలంగాణ /మార్చ్ 25,**
కొండమల్లేపల్లి గ్రామపంచాయతీ లో ప్రతి ఆదివారం నిర్వహించే పశువుల సంత వేలంపాటను ఒక సంవత్సరానికి గాను రూ. 3 కోట్ల 80 లక్షల వెయ్యి రూపాయలతో కల్వకుర్తి నివాసి వర్కాల భాస్కర్ రెడ్డి దక్కించుకున్నారు. ఈ వేలం పాటలో 27 మంది కాంట్రాక్టర్లు పాల్గొనగా వేలంపాట పోటాపోటీగా సాగిన వేలం చివరికి కల్వకుర్తి కి చెందిన వర్కాల భాస్కర్ రెడ్డి సంత వేలంపాటను దక్కించుకున్నారు. అనంతరం భాస్కర్ రెడ్డిని గ్రామపంచాయతీ సర్పంచి, ఉప సర్పంచి వార్డు సభ్యులు సల్వాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి, ఉపసర్పంచి వార్డు సభ్యులు పంచాయతీ కార్యదర్శి గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.